నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
13 ఆగస్టు 2017

భారత మాతకు జేజేలు



mohan PUBLICATIONS
Granthanidhi.blogspot.in
ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆరోగ్యాది అనేక విషయాలు తెలుసుకోండి... ఫేస్‌బుక్
FB@mohanpublications
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,
రాజమహేంద్రవరం – 533 101.
Mohanpublications.com
SUNDAY SPECIAL MAGAZINES
గ్రంథనిధి



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక

చైర్మన్‌తో ముఖాముఖి

ఉత్కంఠ మధ్య అహ్మద్ పటేల్ గెలువు..కామెంట్ ప్లీజ్ సార్!

రాజకీయ పార్టీలకు గెలుపే పరమావధి. ఈ విషయంలో ఆపార్టీ ఈ పార్టీ అనేమి తేడా ఉండదు. అన్నీ రాజకీయ తాను ముక్కలే. ఓ పార్టీ తరుపున గెలిచి మరోపార్టీలో చేరినప్పుడే ప్రజాస్వామ్య విలువలకు పార్టీలు తిలోదకాలిచ్చాయన్న సంగతి మరువరాదు. ఇక గుజరాత్ రాజ్యసభ ఎన్ని కల్లో అర్ధరాత్రి హైడ్రామా సాగి, ఈసీ నిర్ణయంతో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఓట్ల రద్దు కావడం, అహ్మద్ పటేల్ గెలిచిన తీరు మన నేతల నిజస్వరూపానికి అద్దం పడుతోంది.

సార్ హైదరాబాద్‌లో జనవరి 3 నుంచి మెట్రో పరుగులు పెడుతుందట. ఇకనైనా ట్రాఫిక్ సమస్య తీరుతుందా?

ఇది హైథర్ బాదే.. అంతతేలిగ్గా ట్రాఫిక్ సమస్య తీరదు. భాగ్యనగరంలో ట్రాఫిక్ సమస్య తీరాలంటే రవాణా సౌకర్యాలు మెరగు పరచడం కాదు, రోడ్లు కూడా బాగు పడాలి. మరిన్ని ఫ్లై ఓవర్లు రావాలి. అయినా జనవరి 3 నుంచి కేవలం నాగోలు నుంచి బేగంపేట వరకు,మియాపూర్ నుంచి అమీర్‌పేట వరకు.. మాత్రమే మెట్రో రైళ్లు తిరగుతాయి. మొత్తం కాదు. కాకపోతే సమస్య తీవ్రత ఆయా కారిడార్లలో కొంత తగ్గుడం మాత్రం ఖాయం. గుడ్డిలో మెల్ల అన్న చందంగా ఈ వార్తా నగర ప్రజలకు సంతోషదాయకమే!

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు పచ్చజెండా ఊపుతూ ఉమ్మడి ప్రభుత్వాల ఉత్తర్వులు జారీ చేశాయి.. కామెంట్ ప్లీజ్!

ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్లాలనుకుంటున్న తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ఉద్యోగులకు ఇది తీపికబురు. దీని కోసం వారు ముడు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. రెండు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక, కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్రస్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతోపాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు సైతం ఇవి వర్తిస్తాయి.

ఏపీ రెవెన్యూ లోటు రూ.4,117.89కోట్లు మాత్రమేనట.. కామెంట్ ప్లీజ్!

ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం కొత్త షాక్. 2014-15లో రెవెన్యూ లోటును 16వేల కోట్లుగా పరిగణించాలని ఏపీ ప్రభుత్వం, కేంద్రాన్ని కోరుతోంది. కాని ఏపీ రెవెన్యూ లోటు 4,117.89కోట్లు మాత్రమేనని లెక్క తేల్చింది. ప్రత్యేక హోదా విషయంలోనూ ఇలాంటి షాకే ఇచ్చింది. ప్రత్యేక ప్యాకేజీ అంటూ తేల్చేసింది. టీడీపీ ప్రభుత్వం కూడా అదే మంచిదంటూ పల్లవి అందుకుంది. దీంతో ఏపీ అన్యాయం జరిగిందనే చెప్పాలి. పార్లమెంటులో అప్పటి ప్రధాని ఇచ్చిన మాటనే పట్టించుకోని కేంద్రం.. ఏపీ రెవెన్యూ లోటుపై కొత్త లెక్కలు చెప్పడంలో విడ్డూరం ఏముంటుంది చెప్పండి. మన పాలకులు, రాజకీయ పార్టీలే ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలి. అంతా ఏకమైన కేంద్రంపే ఒత్తిడి తేవాలి. లెక్కలు ఎలా ఉన్నా, కొత్తగా ఏర్పడిన రాష్ట్రాన్ని ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది.

గోర్ఖపూర్ విషాదం...63 మంది చిన్నారుల మృతి ..కామెంట్ ప్లీజ్ సార్!

చాలా దారుణం. అమానవీయం. వింటేనే బాధగా ఉంది. అయితే యూపీలోని గోరఖ్ పూర్ ఆస్పత్రిలో ఆక్సిజన్ లేని కారణంగా ఒక్క రోజులోనే 63 మంది పిల్లలు దుర్మరణం పాలవడం మన దేశంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి ఎలా ఉందో ఈ ఉదంతం చెప్పకనే చెబుతోంది. మరో పక్క ఈ సంఘటనను ఆదారం చేసుకొని సీఎం రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్ చేయడం శవరాజకీయాలను తలపిస్తోంది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం నైతిక బాధ్య వహించాలి. అయితే సంఘటన జరిగిన వెంటనే రాజీనామా డిమాండ్ మన కుళ్లు రాజకీయాలకు అద్దం పడుతోంది. బాబా రాఘవ దాస్ మెడికల్ కాలేజీకి పుష్పా కంపెనీ ఆక్సీజన్ సరఫరా చేస్తోంది. అయితే పాత బకాయిలు చెల్లించకుంటే సరఫరా నిలిపివేస్తామని కంపెనీ చెప్పినా అధికారులు పట్టించుకోవడం అనేది బాధ్యతా రాహిత్యం. ఇక ఆక్సిజన్ సరఫరా కంపెనీ కూడా ఇందుకు కొంత బాధ్యత వహించాల్సి ఉంటుంది. మొత్తానికి సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి ఘోరాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉంది.

ఆధార్ నెంబర్ రాయలేదని జవహర్‌లాల్ యూనివర్సిటీ యంత్రాంగం ఎం ఫీల్ విద్యార్థి సిద్ధాంత వ్యాసం తిరస్కరించడం ఎంతవరకు న్యాయం అంటారు?

అన్యాయమే.కాని విద్యార్థికూడా యూనివర్సిటీలు అడిగిన సమాచారం అందివ్వాలి. నిర్లక్ష్యం చేస్తే ఫలితం ఇలానే ఉంటుంది. అయితే ఈవిషయంలో రషీద్ ఎంఫిల్ సిద్ధాంత వ్యాసాన్ని ఎందుకు తిరస్కరించారో అధికారులు ఇంకా వెల్లడించలేదు. అందుకే ఇంతకన్నా ఎక్కువ కామెంట్ చేయలేము. కాని ఇక్కడ ఒక్క విషయం గమనించాలి. మనిషికోసమే చట్టాలు, రూల్స్. కాని చట్టాలకు, రూల్స్‌కు అనుకూలంగా మనుషులు జన్మించరు.

సార్ పంజాబ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో పుట్టగానే ఆధార్ జారీచేస్తారంట. కామెంట్ ప్లీజ్!

సంతోషం. ప్రతిపౌరునికి పుట్టగానే గుర్తింపు లభిస్తుంది. ప్రస్తుతం దేశంలో ప్రతిదానికి ఆధార్ అవసరం కాబట్టి పంజాబ్ ప్రభుత్వం మంచి నిర్ణయమే తీసుకుంది. అయితే ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించిన వారికి మాత్రమే వర్తిస్తుంది. దీంతో ప్రజలు ప్రైవేటు ఆస్పత్రులవైపు పరుగులు పెట్టకుండా కొంత మేర అడ్డుకోవచ్చు. కాకపోతే ప్రభుత్వ ఆస్పత్రుల్లో సౌకర్యాలు మెరుగు పరచాలి. లేదంటే ఆశించిన ప్రయోజనం ఉండదు.

మెయిల్ అడ్రస్
SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

సెటైర్

తిట్ల పురాణం...!

నువ్వు తిరుగుబోతువు....కాదు నువ్వే తిరుగు బోతువు.

నువ్వు.. పచ్చి దొంగవి....కాదు నువ్వే దోపిడి దారువు.

నువ్వు దకాకోరువు.. లేదు నువ్వే దళారీవి.

నిన్ను నమ్ముకున్న వాళ్లందరు నట్టేట మునిగారు.

లేదు నిన్ను నమ్ముకున్న వాళ్లను నువ్వే నట్టేట ముంచావు..

ఆదివారం కావడంతో ఇంటిదగ్గరే ఉన్ననేను...సాయంత్రం టైం పాస్ కోసం ఇంటికి దగ్గర్లో ఉన్న పార్కులోకి వచ్చి కూర్చున్నా. నాకు ఎదురుగా ఉన్న రెండు సిమెంటి అరుగులపై కూర్చున్న పిల్లలు ఏదో మాట్లాడుకుంటున్నారు. వారు రెండు గ్రూపులుగా విడిపోయి మాట్లాడుకోవడం నాకెందుకో వాళ్ల సంభాషణ వినాలన్న ఆసక్తిని రేకెత్తించింది. దాంతో వాళ్లు కూర్చున్న దగ్గరకు వెళ్లి మరో సిమెంటు బల్లపై కూర్చొని, వాళ్లను గమనించనట్లు నటిస్తూ.. ఓ చెవి అటు పడేశా. ఇంకేముంది పైన చెప్పిన విదంగా మాట్లాడు కుంటున్నాడు. ఒక గ్రూపులోని వాళ్లు మీ లీడర్ అదంట, రెండో గ్రూపువాళ్లు మీ లీడర్ ఇది అంటూ తిట్టుకుంటున్నారు. నాకేం పాలుపోలేదు. చూడ్డానికి వా రి మధ్యం వైరం ఉన్నట్లు కనిపించలేదు. కాని తిట్టుకుంటున్నారు.చాలా సేపు ఆలోచించా..వాళ్ల తిట్ల పురాణం రంజుగా సాగుతోంది. అసలు ఎందుకు వాళ్లు తిట్టుకుంటున్నారో అర్ధంకాజు.....వాళ్ల దగ్గరకు వెళ్లా.. నేను వెళ్లగానే వాళ్లు తిట్లు ఆపేసారు. నావైపు అదోలా చూశారు. నేనే కల్పించుకుని అడిగా ..ఎందుకు తిట్టుకుంటున్నారని.....వాళ్లు చెప్పిన మాటలు వింటే నాకు మతి పోయింది. ఇటీవల నంద్యాల ఎన్నికల నేపథ్యంలో వైసీపీ, టీడీపీ నేతలు సాగిస్తున్న ఆరోపణలు, దూషణ పర్వం ఆ పిల్లలకు స్ఫూర్తి. అక్కడున్న వాళ్లంతా ఏడు ఎనమిది తరగతుల విద్యార్థులే. నిత్యం వాళ్ల అమ్మా నాన్నలు టీవీల్లో వార్తలు వింటుంటే వాళ్లు వింటున్నారు. పార్టీ అధినేతలు చేసుకునే ఆరోపణ, ప్రత్యారోపణలను మన మిడియాలో ప్రసారం కావడం.. మాట్లాడే వాళ్లంతా పార్టీ అధినేతలు, పేరున్న లీడర్లు, మంత్రుల కావడంతో వారు మాట్లాడే మాటలు, అవి మీడియాలో ఎక్స్‌పోజ్ వుతున్న తీరు వాళ్లపై ప్రభావం చూపించాయి,.అందుకే వాళ్లు రెండు గ్రూపులుగా విడిపోయి.. ఒకరిని ఒకరు తిట్టుకుంటున్నారు. అది వాళ్లకు ఓ సరదా ఆట. కాని నాకు మాత్రం అది దేశ భవిష్యత్తుపై పేళనున్న తాటాలా అనిపించింది. ఎందుకంటే నేటి విద్యార్థులే రేపటి పౌరులు కదా. అధికారం కోసం మన నేతలు ఒకరిపై ఒకరు బురద చల్లుకోవడం...... అందుకోసం వ్యక్తిగత దూషణలుకు దిగడం,..వాటికి మీడియా విపరీతమైన ప్రచారం కల్పించడం.... అలాంటి నేతలనే మనం అదే పిల్లల తల్లిదండ్రులమైన మనం ఎన్నుకోవడం చూస్తుంటే.. రాజకీయాలు ఇలాగే ఉండాలేమో అనే ఆలోచన పిల్లల్లో కల్గతుంది. అందుకు నిదర్శనమే..పార్క్‌లోని విద్యార్థలు తిట్లపర్వం. ఇలా ఆలోచిస్తూనే నా కర్తవ్యం గుర్తుకువచ్చింది. రాజకీయ నాయకులు మాట్లాడే మాటలు మంచివి కావు. వాటిని మనం ఆదర్శంగాతీసుకోవద్దంటూ.. ఓ మోస్తరు క్లాసు తీసుకున్నా. మనం చెప్పేవింధంగా చెబితే పిల్లలు వింటారు కదా.. అదే నేను చేశా.. నా మాటలు వాళ్లపై కాస్త ప్రభావం చూపినట్లుంది. వాళ్లు కూడా అలాగే అంకుల్ అంటూ ఇండ్లకు వెళ్లిపోయారు. కాని నా మస్తిష్కంలో మాత్రం వాళ్ల తిట్లపురాణం గింగిరాలు కొడుతోంది. గతం గుర్తుకువచ్చింది. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు రామారావు అనుకుంటా.. గతంలో కాంగ్రెస్ వాళ్లను ఉద్దేశించి కుక్కమీతి పిందెలు అనే పదం వాడారు. ఎందకు పనికి రానివారనే అర్ధంలో. అది అప్పట్లో పెద్ద దుమారమే లేపింది. అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ అంటూ...అయితే అప్పట్లో ఎలక్ట్రానికి మీడియా లేదు కాబట్టి అంత ప్రాచుర్యంలోకి రాలేదు.పైగా అన్ పార్లమెంటరీ పదాలు వాడితే.. రాయడానికి వీలుకాని విధంగా తిట్టారని మాత్రం రాసేవారు. కాని నేడు న్యూస్ ఛానెల్స్ పెరిగి పోవడంతో.. లైవ్ కవరేజ్ వస్తోంది. అప్పుడు నేతలు మాట్లాడిన బూతులు సైతం యాధాతదంగా టెలికాస్ట్ అవుతున్నాయి.లుచ్చాలు, లఫంగులు, కుక్కలు, నక్కలు, సన్నాసులు .. ఇలా నోటికి ఎంతమాట వస్తే అంతమాట అనేస్తున్నారు మన నేతాగ్రేసరులు. . టీవీల్లో కూడా ఆలాగే ప్రసారం అవుతోంది. ఇది రానురాను శృతి మించుతోంది. నంద్యాల ఉపఎన్నికల ప్రచార పర్వంలో ఇది ఇంకాస్త ఎక్కువైనట్లుంది విద్యార్థులు చెప్పిన తీరు చూస్తుంటే .. ఒక సీఎంను నడిరోడ్డుమీద ఉరితీసినా పాపం లేదని ప్రతిపక్ష నేత అంటే.....అది రేపిన దుమారం అంతా ఇంతా కాదు. ఆతర్వాత అది వ్యక్తిగత దూషణలకు దారితీసింది. వివాదాస్పద ఆరోపణల పర్వం ఇంకా కొనసాగుతోంది. ఇక్కడ ఎవరు తిట్టారు.ఎవరిని తిట్టారని కాదు నా ఆవేదన. పార్కులో విద్యార్థలను చూశాక, మన లీడర్లు ఇలా తిట్టుకుంటే..దానికి మీడియా అధిక ప్రాధాన్యత ఇస్తుంటే..అదే రాజకీ/యమని మన భావిపౌరులు భావిస్తే.. భవిషత్తులో..లం..కొడుకులు, లం....లు అనే మాటలు కూడా ప్రచారంలోకి వస్తాయేమో అన్న ఆందోళన కల్గుతోంది. ఎందుకంటే.. ఎన్నికల్లో గెలుపుకోసం..రాజకీయ పార్టీల నేతలు ఒకరి మీద ఒకరు దూషణల పర్వం కొనసాగిస్తున్నారు. విజ్ఞత మరిచి ఆరోపణలు చేసుకుంటున్నారు. అలాంటి వారిని ఓటర్లు గెలిపిస్తున్నారు. దీంతో అలా చేయడమే రాజకీయం అనే భావన పిల్లల్లో కల్గుతుంది. అందుకే ఇలాంటి వాటికి చెక్ పెట్టాల్సిన సయం ఆసన్నమైంది. అందుకు ఓటర్లు నడుం బిగించాలి. హుందాగా ప్రచారం చేసే పార్టీలకే మద్దతు ప్రకటించాలి. అలాంటి అభ్యర్థులనే పార్టీలతో ప్రమేయం లేకుండా గెలిపించాలి. లేదంటే.. ప్రస్తుతం పదో పరకో మాత్రమే గుండాలు, రౌడీలు, సనీసం చట్టసభల పట్ల గౌరవం లేనివారు అసెంబ్లీ మెట్లెక్కుతున్నారు. ఇదే ధోరణి కొనసాగితే..భవిష్యత్తులో మంచివాలే ఉండరు. అంతే కాదు ప్రత్యర్థులను బూతులు తిట్టే స్తోమత ఉన్నవారు. దౌర్జన్యం చేయగల్గిన వారు ఎన్నికల్లో గెలుపు గుర్రాలుగా మారినా ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు. తస్మాత్ జాగ్రత్త!



శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి

నవకవిత్వం

నేను సామాన్యున్ని..

మన సంస్కృతికి తిలోదకాలిచ్చి
కట్టు బొట్టు మరిచి పోవడానికి..
నేను నాగరికున్నికాను...
సంప్రదాయానికి విలువిచ్చే సామాన్యున్ని!!
అరకొర బట్టలేసుకుని అంగ్రీజువానిలెక్క ..
బజారుకెక్కి తిరగడం నావల్ల కాదు..
జబ్బల జాకెట్లు వేయలేను
తొడలు కనిపించేలా పొట్టి నిక్కర్లతో..
అందాలు ప్రదర్శిస్తుంటే ఆనందించలేను
నిస్సిగ్గుగా బజారుకెక్కి ....
దాంపత్య జీవితాన్ని ఎగతాళి చేయలేను
ఎందుకంటే నేను నాగరికున్ని కాను..
సంప్రదాయానికి విలువిచ్చే సామాన్యున్ని!!

దేశానికి అన్నం పెట్టే అన్నదాత...దేశాన్ని కాపాడే వీర జవాన్
రాకీయ నినాదంగా మారిపోతే భరించలేను
రైతు బలిదానాలను గాలికి వదిలేసి
సైనికుని ఆత్యత్యాగాలను విస్మరించేసి
ఎప్పుడు అందుతాయో తెలియని..
ఆర్థిక సాయాన్ని రైతుకు ప్రకటించేస్తూ..
జవానుకు జాతీయ జెండా కప్పి సానుభూతి ప్రకటిస్తూ.
గొప్పల కోసం సానియా మీర్జా, సింధూలకు..
ప్రజా ధనాన్ని తగలేస్తూ.. అధికారమే పరమావధిగా సాగుతున్న..
నాయకులు కుళ్లు రాజకీయాలు చూసి సహించలేను
ఎందుకంటే నేను నాగరికున్ని కాను..
పోరు కోసం సిద్ధమవుతున్న సామాన్యున్ని!!

.......చొల్లేటి
9030788048

పెళ్లి తంతు నచ్చింది

సార్..సూర్య ఆదివారంలో అందించిన పెళ్లి తంతు స్టోరీ బాగుంది. మాకు తెలియని పెళ్లి విశేషాలు చెప్పినందుకు సూర్యకు థ్యాంక్స్. ప్రతివారం ఇలాగే కొత్తకొత్త విషయాలు తెలియజేయండి.

...రాజు, కర్నూలు

నిజంగా బాబు వృక్షమే..

ఎడిటర్ అనిల్ మల్నాడ్ నిజంగా బాబు పెంచిన వృక్షమే. ఓ సినిమా హిట్ కావాలంటే అందుకు 24 విభాగాలు శ్రమించాలి. కాని ఒక్క హీరో హీరోయిన్ లేదంటే విలన్కే పేరువస్తుంది. తెరవెనుక అసలైన తారులు న్నారన్న సంగతి మర్చి పోతున్నాం. కాని మీరు వారి గురించి వ్రాయడం నిజంగా అభినందనీయం.

....కార్తీక్, షాద్‌నగర

నిజంగా అపరంజి బొమ్మే..

తెలుగు, తమిళ, మళయాల సినీ ప్రేక్షకులకు సుపరిచితురాలైన నివేదాథామస్ నిజంగా కుందనపు బొమ్మే. చక్కిని అభినయ పరిమ కనపరిచే నివేదా థామస్ గురించి ఇచ్చి అభిమానులను రంజింపచేశారు. చాలా సంతోషం.

....కౌశిక్, లింగంపల్లి, హైదరాబాద్

వావ్ బెంజి సర్కిల్.

సార్ నిజంగా సూర్య దినపత్రికకు ధన్యవాదాలు. మా బెజవాడలోని బెంజిసర్కిల్‌కు ఇంత చరిత్ర ఉందన్న సంగతి ఈతరానికి తెలియదు. చాలా సంతోషం. దాని గురించి ఈ తరానికి తెలియచెప్పినందుకు..

...శ్యామ్, విజయవాడ.

రాఖీ..బాగుంది.

సార్. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రాఖీ



రన్నింగ్ వాయిస్

అంటూ మీరిచ్చిన కవర్ స్టోరీ బాగుంది. రాఖీ ఎలా ప్రారంభమైంది, ఎలా నిలిచి పోయింది అన్న సంగతులు వివరంగా అందించినందుకు ధన్యవాదాలు.

...ఇందు, కర్నూలు

అందాల తారలే

అందాల తారలే కాదు అపరంజి బొమ్మలు కూడా అలనాటి తారలు. అందం అభినయం వారి సొంతం. జయంతి, జయచిత్రల గురించి మంచి సమాచారం అందించారు. దన్యవాదాలు.

..షణ్మగ శర్మ, కూకట్‌పల్లి, హైదరాబాద్

బుడతడు బేషుగ్గా ఉన్నాడు

బుడతడు భేషుగ్గా ఉంటున్నాడు. ఈ వారం బుడతడి అమాయకత్వం నచ్చింది. రంగులవేయడం, దారి కనుక్కోవడం లాంటి ఉపశీర్షికలు బాగుంటున్నాయి. పిల్లలను అలరిస్తున్నాయి.

...రాంబాబు, వరంగల్

'కూని'రాగాలు

కలల్ని లాగేసుకునే అవకాశం లేదు..!
కలతల్ని పంచుకునే మనసులు లేవు..!!

చీకటి కళ్లు తెరిస్తే తారకలుండవు..!
ఆకలి మరచిపోతే ఆశలు ఉండవు..!!


నీకు నువ్వు నచ్చకుంటే మనుగడుండదు..!
కాలం భారం అనుకుంటే గమనముండదు..!!

మనసు పారేసుకంటే వెనక్కి రాదు..!
వయసు మీరితే వలపుల వల పారదు..!!

కరుణ చూపితేనే కాఠిన్యం కరుగుతుంది..!
స్వప్నం ఫలిస్తేనే సంబరం రెట్టింపవుతుంది..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్

ఫన్ చ్ నారు







వాట్సాప్ ఫీచర్స్ అదుర్స్.. వీటి గురించి మీకు తెలుసా?

వాట్సాప్ ఇన్ స్టంట్ మెస్సెంజర్ నేడు చాలా మంది స్మార్ట్ ఫోన్ యూజర్లు ఉపయోగించే యాప్. అతిపెద్ద సమాచార వారధి. మెస్సేజ్ వస్తే చూసుకోవడం, రిప్లయ్ ఇవ్వడం, స్వయంగా మెస్సేజ్ పోస్ట్ చేయడం, ఫొటోలు, వీడియో పంపుకోవడం, వీడియో కాల్ చేసుకోవడం ఇవన్నీ వాట్సాప్ తో బాగా పెరిగిపోయాయి. ఎక్కడెక్కడివారితోనో అనుసంధానిస్తున్న ఈ డీజిటల్, సామాజిక మాధ్యమంలో ఎన్నో ఫీచర్లున్నాయి.

టు స్టెప్ వెరిఫికేషన్... ఇది అధిక భద్రతనిచ్చే ఫీచర్. వాట్సాప్ వాడడం చాలా సులభం అన్న విషయం తెలిసిందే. యాప్ డౌన్ లోడ్ చేసుకుని మీ మొబైల్ నంబర్ ఇస్తే ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ నంబర్ ను యాప్ లో టైప్ చేస్తే అకౌంట్ యాక్టివేట్ అయిపోతుంది. ఒకవేళ మీ ఫోన్ ను ఎవరైనా కొట్టేశారనుకోండి, అప్పుడిక పరిస్థితి ఏంటి..? మీ వాట్సాప్ ఖాతాను వేరే వాళ్లు దుర్వినియోగం చేసే అవకాశం లేకపోలేదు. అందుకే దీన్ని నివారించేందుకు టు ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ ను వాట్సాప్ తెచ్చింది. దీనికి మీరు ఆరు అంకెల పాస్ కోడ్ ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో ఏ ఫోన్లో అయినా, మీ వాట్సాప్ ఖాతాను యాక్టివేట్ చేసుకునే ముందు ఈ పాస్ కోడ్ ను వాట్సాప్ అడుగుతుంది. ఇది ఇస్తేనే మీ ఖాతా పనిచేస్తుంది. ఒకవేళ దీన్ని మర్చిపోతే ఈ మెయిల్ ద్వారా రీసెట్ చేసుకునే అవకాశం ఉంది. ఈ ఆప్షన్ అకౌంట్ విభాగంలో ఉంటుంది.

గ్రూపులో ఫలానా మెస్సేజ్ కు రిప్లయ్లా ఎలా?

వాట్సాప్ గ్రూపులో 250 మంది వరకూ సభ్యులు ఉండే అవకాశం ఉంటుంది. గ్రూపులో 50 మంది ఉండొచ్చు, 100 మంది ఉండొచ్చు. ఆ గ్రూపులో మీరు కూడా ఉన్నారనుకోండి. గ్రూపు అన్న తర్వాత ప్రతీ రోజూ పదుల సంఖ్యలో సందేశాలు పోస్ట్ చేస్తుంటారు. వారిలో ప్రత్యేకంగా ఎవరో ఒకరి పోస్ట్‌కు స్పందించాలనుకుంటున్నారు... వాళ్లెవరో తెలియదు. అలాంటప్పుడు నేరుగా వారి పోస్ట్ కే స్పందిస్తున్నట్టు తెలియజేసే అవకాశం ఉంది. ఏ పోస్ట్ కు అయితే స్పందించాలనుకుంటున్నారో ఆ పోస్ట్ పై ప్రెస్ చేసి ఉంచాలి. అది సెలక్ట్ అయిన వెంటనే ఆండ్రాయిడ్ యాప్ అయితే పై భాగంలో యారో మార్కులు రెండు కనిపిస్తాయి. ఒకటి ఎడమ చేతి వైపు తిరిగి ఉంటుంది. ఇంకోటి కుడిచేతి వైపు తిరిగి ఉంటుంది. ఎడమ వైపు యారో మార్కును సెలక్ట్ చేసుకున్న వెంటనే అసలు మెస్సేజ్ ను కాపీ చేసి ఓ బాక్స్ క్రియేట్ అవుతుంది. దానిపై మీరు టెక్ట్స రాసి పోస్ట్ చేయడమే.

గ్రూపులో మీ మెస్సేజ్ ఎవరు చదివారు...?

గ్రూపులో చాలామంది సభ్యులుంటారు. కానీ ఒక సందేశాన్ని ఎవరైనా చూశారా? లేదా అన్నది ఎలా తెలుస్తుంది...? విడిగా ఓ కాంటాక్టుతో చాట్ చేస్తే, వారు మీ మెస్సేజ్ చూసిన వెంటనే బ్లూరంగులో డబుల్ టిక్ మార్క్ కనిపిస్తుంది. కానీ గ్రూపులో ఏ మార్కూ కనిపించదు. అయినప్పటికీ మీరు పోస్ట్ చేసిన మెస్సేజ్ ను ఎవరు చూసిందీ తెలుసుకునే సదుపాయం ఉంది. ఇందుకు మీరు పోస్ట్ చేసిన మెస్సేజ్‌ను ప్రెస్ చేసి ఉంచితే ఆండ్రాయిడ్ ఫోన్ అయితే యాప్ పై భాగంలో మార్కు కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే చూసినవారి జాబితా కనిపిస్తుంది.

వాయిస్ మెస్సేజ్ లను రహస్యంగా వినడం

కొందరికి టెక్ట్స పోస్ట్ చేయడం అంటే తెగ బద్ధకం. సులభంగా వాయిస్ రూపంలో మెస్సేజ్ పంపుతుంటారు. పొరపాటున దానిపై వేలు పడినా ఆ వాయిస్ బయటకు వినబడుతుంది. నలుగురిలో ఉన్నప్పుడు ఇబ్బందిగా అనిపిస్తుంది ఇది. ఆ సమయంలో మీరు వెంటనే ఆ ఫోన్ ను చెవి దగ్గర పెట్టుకుంటే చాలు. ఇక ఆ వాయిస్ ఓపెన్ స్పీకర్ నుంచి ఇయర్ స్పీకర్ కు మారిపోతుంది. దాంతో మీ చెవికి వినిపిస్తుందేగానీ బయటకు కాదు.



మీ టెక్ట్స మంచిగా కనిపించాలంటే...?

పోస్ట్ చేసే లెటర్స్ మరింత ప్రత్యేకంగా కనిపించాలంటే అందుకు వీలుంది. వాట్సాప్ లో మీ టెక్ట్స కు ముందు, తర్వాత ★ గుర్తుతో పోస్ట్ చేయండి. దాంతో అవి బోల్డ్ గా కనిపిస్తాయి. అలాగే మెస్సేజ్ కు ముందు, తర్వాత అండర్ స్కోరు గుర్తుతో పోస్ట్ చేయండి అవి ఇటాలియన్ స్టయిల్ లో కనిపిస్తాయి. అలాగే, స్పెషల్ కేరక్టర్లు (బ్రాకెట్లు, కామాలు, డేష్ లు) టెక్ట్స కు అటువైపు, ఇటువైపు టైప్ చేసి పోస్ట్ చేసినా అవి ప్రత్యేకంగా కనిపిస్తాయి.

ఒకే మెస్సేజ్ ఎక్కువ మందికి

ఒకటే సందేశాన్ని ఒకే సమయంలో ఎక్కువ మందికి పంపించాలంటే విడివిడిగా ఒక్కొక్కరి కాంటాక్ట్ ను సెలక్ట్ చేసుకుంటూ పంపాల్సిన పనిలేదు. వాట్సాప్ ఓపెన్ చేసిన తర్వాత పై భాగంలో మూడు చుక్కలతో ఉన్న మెనూను క్లిక్ చేస్తే న్యూ బ్రాడ్ కాస్ట్ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని ఓకే చేస్తే కాంటాక్టు లిస్ట్ లోకి వెళతారు. కాంటాక్టుల్లో మీరు ఎవరికైతే పంపాలనుకున్నారో వారి కాంటాక్టును సెలక్ట్ చేసుకుంటే బ్రాడ్ కాస్ట్ లిస్ట్ రెడీ అయిపోతుంది. ఆ తర్వాత అది కాంటాక్టుల్లో అన్నింటికంటే పైన కనిపిస్తుంది. కావాలనుకున్నప్పుడు బ్రాడ్ కాస్ట్ లిస్ట్‌ను ఎడిట్ చేసుకోవచ్చు. కొత్త పేర్లను యాడ్ చేసుకోవడం, ఉన్నవారిని తొలగించడం వంటివి కూడా చేసుకోవచ్చు. ఎప్పుడైనా ఏదైనా మెస్సేజ్ ను పంపుతున్న సమయంలో కాంటాక్టు లిస్టుల్లో కనిపించే బ్రాడ్ కాస్ట్ లిస్ట్ ను ఎంచుకుంటే ఒకేసారి అందరికీ చేరుతుంది.

డేటా వినియోగం తగ్గించుకోవాలా...?

వాట్సాప్ లో డిఫాల్ట్ గా ఓ ఆప్షన్ ఉంటుంది. వాట్సాప్ లో ఎవరైనా పంపిన ఇమేజెస్, వీడియోలు డౌన్ లోడ్ అయిపోతాయి. దీనివల్ల డేటా వినియోగం బాగా పెరిగిపోతుంది. అంతేకాదు ఫోన్ మెమరీ మొత్తం నిండిపోతుంది. ఈ ఇబ్బంది ఉండకూడదు అనుకుంటే ఆటోమేటికల్లీ డౌన్ లోడ్ ఆప్షన్ ను ఆఫ్ చేసుకోవాలి. ఆ తర్వాత నుంచి మీకు ఎవరైనా ఫొటోలు, వీడియోలు పంపితే మీరు వాటిని టాప్ చేసి డౌన్ లోడ్ చేసుకుంటేనే డౌన్ లోడ్ అవుతాయి. దీనివల్ల డేటా వినియోగం చాలా వరకు తగ్గుతుంది. ఎందుకుంటే అవసరం అనుకున్న వీడియోలు, ఫొటోలనే డౌన్ లోడ్ చేసుకుంటారు గనుక. ఇక మీడియా డౌన్ లోడెడ్ ఆప్షన్ లోనూ డేటా, వైఫై అన్న ఆప్షన్లు కూడా కనిపిస్తాయి. అంటే ఒకవేళ వైఫై డేటాపై డౌన్ లోడ్ కోరుకుంటే దాన్ని ఓకే చేసుకోవచ్చు. ఇందుకోసం సెట్టింగ్స్‌లో డేటా యూసేజ్ ఆప్షన్ కు వెళ్లాలి. దీనికి తోడు లోడేటా యూసేజ్ అనే ఆప్షన్ కూడా ఉంది. వాట్సాప్ కాల్ చేసుకున్నప్పుడు తక్కువ డేటా ఉపయోగించుకునేందుకు ఇది. అలాగే, మీడియా (ఫొటోలు, వీడియోలు) ఏ నెట్ వర్క్ లో డౌన్ లోడ్ కావాలన్నదీ సెట్ చేసుకోవచ్చు. అంటే వైఫ్ కు కనెక్ట్ అయినప్పుడా లేక మొబైల్ లో డేటా ఆన్ చేసినప్పుడు డౌన్ లోడ్ కావాలా అన్నది నిర్ణయించవచ్చు.

చాట్స్, గ్రూపులను మ్యూట్ చేసేద్దాం

కొన్ని చాట్ కాంటాక్టుల నుంచి అదే పనిగా మెస్సేజ్‌లు వస్తున్నాయా...? గ్రూపులో వందల మంది సభ్యులు చేసే పోస్ట్ లు, ఆ నోటిఫికేషన్లతో చిరాకు అనిపిస్తోందా..? అయితే వాటిని మ్యూట్ చేసేయండి. ఆడియో రూపంలో అలర్ట్ ను, నోటిఫికేషన్‌ను కూడా మ్యూట్ చేయవచ్చు. దాంతో మెస్సేజ్ వచ్చినాగానీ మీకు తెలియదు. ప్రత్యేకంగా వాట్సాప్ ఓపెన్ చేసినప్పుడే ఆయా మెస్సేజ్ లు వచ్చినట్టు తెలుస్తుంది. మ్యూట్ చేసేందుకు కాంటాక్టును లేదా గ్రూపును సెలక్ట్ చేసుకుంటే మెనూ మ్యూట్ ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని యాక్టివేట్ చేసుకోవచ్చు.

గోప్యత/రహస్యం

వాట్సాప్ వాడుతున్నారు. వాట్సాప్ లోనే ఉన్న మీ సన్నిహితులు, స్నేహితులు మీరు చివరిగా ఎప్పుడు వాట్సాప్ లోకి వచ్చారు, వారు పంపిన సందేశాలను మీరు చూశారా లేదా తెలుసుకోవచ్చు. వాట్సాప్ ఓ కాంటాక్ట్ ను సెలక్ట్ చేసుకుని ఓపెన్ చేసిన తర్వాత పై భాగంలో ఆ కాంటాక్టుకు చెందిన వ్యక్తి ఎప్పుడు వాట్సాప్‌లోకి వచ్చిందో సమయాన్ని పేర్కొంటూ లాస్ట్ సీన్ అని కనిపిస్తుంది. ఇక మీరు మీరు మెస్సేజ్ లు, ఫొటో, వీడియోలను చూస్తే వాటిపై బ్లూ రంగు డబుల్ టిక్ మార్క్ ఉంటుందని తెలుసు కదా. ఇలా మీరు చూసింది ఎదుటి వారికి తెలియకూడదంటే లాస్ట్ సీన్ ఆప్షన్‌ను ఆఫ్ చేసుకోవాలి. బ్లూకలర్ టిక్ మార్క్ ను కనిపించే దాన్ని ఆఫ్ చేసుకోవచ్చు. సెట్టింగ్స్‌లో అకౌంట్ విభాగం లోకి వెళితే ప్రైవసీ అనే ఆప్షన్ ఒకటుంది. ఈ ప్రైవసీలో గోప్యతకు సంబంధించిన ఆప్షన్లు కనిపిస్తాయి. అయితే, మీరు మీ ఉనికిని కనిపించకుండా ప్రైవసీ సెట్టింగ్స్ పెడితే మాత్రం ఎదుటి వారు మీ మెస్సేజ్ లు, ఫొటోలు చూసినదీ మీకు తెలియదు. అలాగే, మీ కాంటాక్టుల్లోని వారు చివరి సారిగా వాట్సాప్ కు ఎప్పుడు వచ్చినదీ కూడా తెలియదు. మీరు ఏవైతే ప్రైవసీ కావాలనుకున్నారో, అదే ప్రైవసీ మీ కాంటాక్టులకు కూడా వాట్సాప్ అమలు చేస్తుంది.

డాక్యుమెంట్ల షేరింగ్

వాట్సాప్ లో ఫొటోలు, వీడియోలతోపాటు డాక్యుమెంట్లను కూడా పంపుకోవచ్చు. పీడీఎఫ్, ఎక్సెల్, వర్డ్ ఫైల్స్ ను పంపుకోవచ్చు.

హోమ్ స్క్రీన్ పై చాట్ షార్ట్ కట్

మీరు కొన్ని కాంటాక్టులతో తరచుగా చాట్ చేస్తుంటే తరచూ వాట్సాప్‌లో వారి కోసం సెర్చ్ చేసుకునే శ్రమ లేకుండా షార్ట్ కట్ పెట్టేసుకుంటే సరి. ఇందుకోసం వాట్సాప్‌లో చాట్స్ లిస్ట్‌కు వెళ్లి కాంటాక్టుపై ప్రెస్ చేసి పైన మూడు చుక్కలున్న మెనూలో యాడ్ చాట్ షార్ట్ కట్ ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని ఓకే చేస్తే ఆ కాంటాక్టు ఐకాన్ హోమ్ స్క్రీన్ పై కనిపిస్తుంది.





అలవాటు అనేదాన్ని అరికట్టకపోతే, అది త్వరలోనే ఒక అవసరంగా మారిపోతుంది.-సెయింట్ ఆగస్టిన్




1980-90ల మధ్యకాలంలో దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చారు కోదండరామిరెడ్డి. సంధ్య చిత్రంతో దర్శకుడిగా తన సత్తా నిరూపించుకున్నాడు. కె.రాఘవేంద్రరావు శిష్యుడిగా పరిచయం అయ్యాడు...అందుకే ఆయనలాగే తన ప్రతి పాటనూ ఎంతో రిచ్‌గా చూపించేవాడు. చిరంజీవి, కె.ఎస్.రామారావు, ఎ.కోదండరామిరెడ్డి కాంబినేషన్‌లో వచ్చిన ప్రతి సినిమా బ్లాక్‌బస్టర్ విజయం సాధించింది. కొన్ని బ్యానర్లు కేవలం కోదండరామిరెడ్డితోనే తమ సినిమాలను తీసి మంచి విజయాలను సొంతం చేసుకున్నాయి. దాదాపు 90కి పైగా సినిమాలు చేసిన కోదండరామిరెడ్డి అందులో 25 చిత్రాలు మెగాస్టార్ చిరంజీవితోనే. చిరును రాత్రికి రాత్రి మెగా హీరోగా మార్చేసిన దర్శకుడు కూడా ఆయనే.



విజయోత్సవ చిత్రాల దర్శకుడు

1950, జూలై 1న ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరులో కోదండరామిరెడ్డి గారు జన్మించారు. 1980లో 'సంధ్య' సినిమాతో దర్శకుడిగా తెలుగు తెరకు పరిచయమయ్యారు. పట్టున్న కథను గుట్టుగా పట్టి, దానికి అనువైన మసాలాలు దట్టించి, జనాన్ని కట్టిపడేసిన చతురుడు దర్శకుడు ఎ.కోదండరామిరెడ్డి. ఆయన పేరు వినగానే ఠక్కున చిరంజీవి గుర్తొస్తారు. అదేంటి కోదండరామిరెడ్డి పేరు వింటే చిరు పేరు గుర్తుకు రావడమేంటనే ప్రశ్నకు సమాధానం వీళ్ళిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్సే.

చిరంజీవిని టాప్ స్టార్‌గా నిలిపింది నిస్సందేహంగా కోదండరామిరెడ్డి చిత్రాలేనని చెప్పొచ్చు. చిరంజీవి మెగాస్టార్ అయ్యేందుకు ఓ



మైలురాయిగా నిలిచిన సినిమా 'ఖైదీ'. చిరంజీ వితోనే కోదండరామిరెడ్డి పలు ప్రయోగాలు చేస్తూ సాగారు... అందుకు తగ్గ ఫలితాలనే సాధిం చారు. ఇదే తరహాలో బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ తోనూ కోదండరామిరెడ్డి విజయయాత్ర సాగించారు. రెండు దశాబ్దాలుగా దాదాపు 90కి పైగా వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన ఘనత కోదండ రామిరెడ్డిదే అనటంలో అతిశ యోక్తి లేదు. తెలుగు సినిమా చరిత్రలో దర్శకుడిగా తన కంటూ ఓ ప్రత్యేక గుర్తిం పుని, శైలిని కోదండరామిరెడ్డి సృష్టించుకున్నారు. కోదండ రామిరెడ్డి కొన్ని చిత్రాలకు నిర్మాతగానూ వ్యవహరించారు. అయితే దర్శకునిగానే కోదండరామిరెడ్డి జనం మదిలో నిలచిపోయారు.



ఇప్పటి వరకు 97 చిత్రాలను రూపొందించిన కోదండరామి రెడ్డి వంద సినిమాల మైలు రాయి దాటాలని ప్రయత్నిస్తు న్నారు. కె.రాఘవేంద్రరావు శిష్యుడైన కోదండరామిరెడ్డికి దర్శకుడిగా తొలిచిత్రం సంధ్య. హిందీ చిత్రం 'తపస్య' ఆధారంగా తీసారు. కుటుంబ చిత్రంగా ఆ చిత్రం గొప్పగా విజయవంతమైంది. చాలా కొద్దికాలంలోనే పెద్ద హీరోలతో అవకాశాలు వచ్చాయి. చిరంజీవిని తారాపథానికి తీసుకెళ్ళిన ఖైదీ చిత్రం కోదండరామిరెడ్డి దర్శకత్వంలో వచ్చింది. న్యాయం కావాలి చిత్రంతో మొదలైన వీరి సినీ నిర్మాణ బంధం ముఠా మేస్త్రి సినిమా వరకు సాగింది. వీరిద్దరు కలిపి 23 సినిమాలకు పనిచేసారు. అందులో 80% విజయం సాధించాయి. ఆ కాలంలోని కథానాయకుల్లో ఒక్క ఎన్.టి.ఆర్‌తో తప్ప అందరు ప్రముఖ నటులతోనూ చిత్రాలు తీసారు.

కోదండరామిరెడ్డి నెల్లూరు జిల్లా మైపాడులో మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. ఈయన తండ్రి వెంకూరెడ్డి, తల్లి రమణమ్మ. ఇందుకూరుపేట, నరసాపురంలో చదువు కొనసాగించి, ఎస్.ఎస్.ఎల్.సి దాకా చదువుకున్నాడు. విద్యార్థి దశనుండే నాటకాలంటే కోదండరామిరెడ్డికి పిచ్చి. పీయూసీ చదువుతూ మధ్యలోనే చదువు మానేసి సినిమాల్లో హీరో అవ్వాలనే కోరికతో రైలెక్కి మద్రాసు వచ్చాడు.

హీరోగా అవుదామని: మొదట హీరోగా అవుదామని చాలా ప్రయత్నాలే చేశాడు.



అవన్నీ ఫలించలేదు. చివరకు పి.చంద్రశేఖర్‌రెడ్డి కూడా నెల్లూరే కావడంతో ప్రాంతీయాభిమానంతో కోదండరామిరెడ్డిని తన వద్ద చేర్చుకున్నాడు. ఆ తర్వాత వి.మధుసూధనరావుకు పరిచయం చేశారు. అక్కడే కె.రాఘవేంద్రరావు పరిచయం అయ్యారు. ఆ తర్వాత రాఘవేంద్రరావుతో ట్రావెల్ అవుతూ వచ్చారు కోదండరామిరెడ్డి. వి.మధుసూధనరావు వద్ద కూడా అప్పుడప్పుడూ అవకాశం వచ్చినప్పుడు పనిచేశాడు.

అయితే సంధ్య సినిమాకంటే ముందుగా రాం రాబర్ట్ రహీమ్ చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం లభించింది. అయితే ఆ చిత్ర నిర్మాతలు కోదండరామిరెడ్డి కొత్త దర్శకుడు కదా అని ధైర్యం చేయలేకపోయారు. అయితే ఆ చిత్రానికి విజయనిర్మల దర్శకత్వం వహించారు. ఆ చిత్రం హిందీలో అమితాబ్ నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం రామ్ రాబర్ట్ రహీమ్ చిత్రానికి రీమేక్. తెలుగులో సూపర్‌స్టార్ కృష్ణ, రజనీకాంత్‌లు హీరోలుగా నటించారు. తొలి చిత్రమే మల్టీ స్టారర్ చిత్రాన్ని చేసే ఛాన్స్ మిస్ అయ్యారు కోదండరామిరెడ్డి. అయితేనేం తర్వాత తనేమిటో నిరూపించుకుని హీరో కృష్ణకు కూడా ఎన్నో విజయవంతమైన చిత్రాలను అందిం చారు. ఆ రోజుల్లో ఒక్క సీనియర్ ఎన్‌టీ రామారావుతో తప్ప మిగిలిన అందరి హీరోలతో పనిచేసిన ఏకైక దర్శకుడు.

తన కుమారుడు వైభవ్‌ను హీరోగా తెరంగేట్రం చేయించారు. అయితే వైభవ్ హీరోగా అంతగా నిలదొక్కుకోలేకపోయాడు. ఇంకా అవకాశాల వేటనే కొనసాగిస్తున్నాడు వైభవ్.

చిరంజీవితో ఖైదీ చిత్రం చేసేముందర ఆ స్టోరీకి హీరో కృష్ణను సంప్రదించడం జరిగింది. అయితే కృష్ణ బిజీగా ఉండి హీరో చిరంజీవి పేరును ప్రపోజ్ చేయడం జరిగింది. అంతే ఆ సినిమాతో చిరంజీవి స్టార్‌డమ్ ఒక్కసారిగా మారిపోయింది. కోదండరామిరెడ్డితో చిరంజీవి దాదాపు 25 సినిమాలు చేశాడు. అందులో ఎక్కువ శాతం విజయం సాధించాయి. క్రియేటివ్ కమర్షియల్స్ బ్యానర్ నిర్మాత కె.ఎస్.రామారావుతో గట్టి అనుబంధం ఏర్పడింది. వరుసపెట్టి అభిలాష, ఛాలెంజ్, రాక్షసుడు, మరణమృదంగం, స్టువర్ట్‌పురం పోలీస్ స్టేషన్ వంటి నవలా చిత్రాలకు దర్శకత్వం వహించాడు కోదండరామిరెడ్డి.

కేవలం స్వశక్తితో పైకివస్తారు కొందరు. వారి దగ్గర అదృష్టాన్ని గురించి మాట్లాడడం నిష్ప్రయోజనం. -ఇట్ బవై.

తెలుసుకుందాం!

దేవాలయాల్లో న్యూడ్ శిల్పాల రహస్యం..!?

సహజంగా గమనించినట్లైతే కొన్ని దేవాలయాల మీద దేవతా ప్రతిమలు, శిలుల, కళాకండాలుగా చెక్కిన బొమ్మలు న్యూడ్ గా ఉంటాయి. మరి పవిత్రమైన దేవాలయాలపై ఈ బూతు బొమ్మలు ఎందుకుంటాయి? అనే ఆలోచన వచ్చినా , దానిగురించి మనం పెద్దగాపట్టించుకోము. ఆ బమ్మలను చూసి ఆనందిస్తాం. కాని బూతు బొమ్మల వెనుక మనకు తెలియిని ఎన్నో నీతి నియమాలు ఉన్నాయి. అందులో మన జీవితానికి సంబంధించిన పరమార్థం దాగుంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ప్రాచీన సంస్కృతి సంప్రదాయాల్లో ఎక్కు వాటిలో స్త్రీల స్వామ్యమూ, సంభోగ స్వేచా ఉండేది. అంతేకాదు దేవతారాధనకు సంభోగమే ముఖ్య సాధన అన్న అభిప్రాయమూ ఉండేది. అందుకే దేవాలయాలు క్రీడా మందిరాలుగా ఉండేవని లిఖిత పూర్వకంగా ఆధారాలున్నాయి. అవేంటంటే సంభోగం పవిత్రమైన దైవభక్తికి సూచన. దానిని జరపని వారు పావులు అని ప్రాచీన సంస్కృతులు మనకు తెలియ జేస్తున్నా.యి. వాటిని పండితులు అవుననే చెప్పారు. ఆ రోజుల్లో దేవుడిని పురుష భాగంగా భావించేవారు. దేవుడు అంటే ఒక గొప్ప పురుషాంగం. ఆ పురుష భాగమే మన దేవతా నామాలతో లింగం అయ్యింది. ఆ స్త్రీ భాగమే పానపట్టం అంటున్నాం. అవి అప్పటి ముద్దు పేర్లు. వీటి ఆకారాన్ని బట్టి చూస్తే ఆ రెండూ ఏమిటో తెలియకనే తెలుస్తుంది.

అంతెందుకు పూజలకు మూలాధారాలు జగన్నాథంలో చూడండి. వస్తూ వస్తూ రథం ఆగిపోతుంది. అప్పుడు తిట్లపురాణం మొదలు పెడతారు. తిట్టని వాడు పాపాత్ముడే. అక్కడ స్త్రీ, పురుష అవయవాల్లాగా పిండి వంటలు, మిఠాయిలు తయారు చేస్తారు. పిండి వంటల్లో భూతు బుద్ధి తప్పదు. ఆ పిండివంటలు, మిఠాయిలు దేవతలకు సమర్పిస్తారు. వాళ్లలో వాళ్లు పంచుకుంటారు. అందరూ కలసి తింటారు. ఇలా చేస్తే స్త్రీ అవయవాలకు అంటి పెట్టుకుని ఉండే దోషాలు తొలగిపోతాయని వారి నమ్మకం. ఇప్పటికీ మనలో ఆడపిల్లలు రజ్వస అయినప్పుడు చిమ్మిలి దంచి స్త్రీ అవయవాల రూపంలో చేసి అవయ దోష పరిహారార్థం ఇతరులకు పంచి పెట్టడం ఆచారం. ఇప్పటికీ దేశంలోని అనేక గ్రామీణ ప్రాంతాల్లో ఈ ఆచారం ఉంది. భారతదేశంలోని ప్రాచీన దేవాలయాల మీద న్యూడ్ గా శిల్పాలు ఎందుకు చెక్కేవారు అని చాల మందికి తెలియదు. ప్రతి నిత్యం దేవాలయానికి వెలుతూ దైవ ధ్యానంలో పడి సృష్టి కార్యాన్ని విస్మరించ కూడదన్న హెచ్చరిక చేయడానికే ప్రాచీన దేవాలయాలపై శృంగార భంగిమలను చెక్కించేవారు మన పూర్వీకులు.

ఈనాటి మన నిత్య జీవితంలో ఉండే వేగం పూర్వీకులకు ఉండేది కాదు. పూర్వీకులు నిబ్బరంగా, నిశ్చలంగా ఉండేవారు. చాలమంది ప్రతి రోజు దేవాలయాలకు వెళ్లే వారు. పెద్దలతో పాటు యుక్త వయస్సులో ఉన్న వారు దేవాలయాలకు వెళ్లి రావడం పారిపాటి. అంతేకాదు పూర్వకాలంలో యువకులకు సంతృప్తి కరమైన లైంగిక జీవితం లభించేది కాదు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ వలనే యువకులు లైంగిక జీవితానికి దూరం అయ్యే వారు అని పురాణాలు చెబుతున్నాయి. యువకులు ఎక్కువగా దేవాలయాల్లో నిద్రపోయేవారు. వారిలో లైంగిక ప్రవృత్తిని పెంచడానికి దేవాలయాలపై ఇలాంటి శిల్పాలు చెక్కించే వారు.

ఇక పూర్వం ధర్మ, అర్థ, కామ, మోక్ష అనే చతుర్విధములైన పురుషార్థాలను ప్రతి పురుషుడు సాధించాలి అని కచ్చితంగా నియమం ఉండేది. పురుషార్థమైన ధర్మం అంటే ప్రతి పురుషుడు ధర్మ సాధన చెయ్యాలి. అంటే దాని అర్థం చదువుకోవటం లేదా వృత్తి విద్యను నేర్చుకోవడం. వీటిలో ఏదో ఒకటి కచ్చితంగా చేయాలి.

పురుషార్థమైన అర్థం (ధనం) అంటే ప్రతి పురుషుడు తాను, తన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు లేకుండా సుఖంగా జీవితం గడపడానికి అవసరమైనంత ధనం సంపాదించాలి. పురుషార్థమైన కామం అంటే ప్రతి పురుషుడు వివాహం చేసుకుని గృహస్థు ధర్మాలను పాటించాలి. మోక్షం అంటే పురుషుడు జీవిత చరమాకంలో మోక్ష మార్గాలను అనుసరించి ముక్తి పొందాలి. ధర్మ, అర్థ, కామ పురుషార్థాలను తెలుసుకుని జయించాలి.. అని చెప్పడానికి కామి గాక మోక్షగామి కాదు అనే వారు. ఈ విషయం తెలియ చెప్పడానికి ఆలయాల మీద ఈ విధమైన న్యూడ్ శిల్పాలు చెక్కించే వారు అని పెద్దలు చెబుతున్నారు.

మీకు తెలుసా?

ప్రపంచం లో ఆక్సిజన్ పీల్చుకొని, ఆక్సిజన్ వదిలే ఏకైక ప్రాణి మన గోవు.... ఇంకో అద్భుతమైన విషయం తెలుసా? .....

మనం తల్లి గా భావించే ఈ గోవు తో రోజు కొన్ని క్షణాలు వాటికి మేత పెట్టడం, వాటితో పాటు కొంత సమయం గడపటం వల్ల, మన శరీరం లో వున్న అనారోగ్యాన్ని , ఆ గోవు ముక్కు లో వున్న ఒక గ్రంధి ద్వారా గ్రహిస్తుంది, తరువాత మేత కు వెళ్ళినప్పుడు మన రోగ నివారణకు కావలసిన మూలికలను, గడ్డి ని తిని, అందుకు తగిన విధం గా పాలు ఇస్తుంది, ఆ పాలు తాగడం వల్ల మన వ్యాధి నయం అవుతుంది. ఇది మహా అద్భుతం. అందుకే ప్రతి ఒక ఇంట్లో ఒక గోవు వుంటే దైవం మన వెంటె వున్నట్లు మన పురాణాల లో చెప్పారు. మన

భారత దేశం లో జాతి ఆవులు 36 రకాలు, ప్రపంచం లో వింత వ్యాధి సోకడం తో ఎన్నో జాతులు నశించిపోయాయి. కాని మన జాతి గోవు జాతు ల పై ఆ ప్రభావం పడలేదు. ఎండకు, వానకు, చలి కి అన్నిటికి తట్టుకొని జీవించింది. ఏ శాస్త్రవేత్తలకు అర్థం కానిది మన గోవు, వారు ఎన్ని జన్యు మార్పిడి లు చేసిన జాతి అయిన అన్ని వాతావరణాల కు తట్టుకోలేక పోతున్నాయి ఆ కృ ఎతిమ జాతులు. అందుకే ప్రపంచం లో ఎన్నో దేశాలు మన గోవు ను ఎగుమతి చేసుకొని వృఎద్ధి చేసుకొంటున్నారు.

ఇక గోమూత్రం లో 47 రకాల మూల పదార్థాలు వున్నాయి. మన పురాణాల లో చెప్పిన పంచాకవ్యం లో ని 64 సూత్రాల పైన జరిగిన పరిశోధన తో గోమూత్రం మరియు గోవు పేడ తో 300 రకాల మానవుల ఆరోగ్యానికి సంబంధించిన అవుషదాలు కనుగొన్నారు. అలానే వ్యవసాయానికి సంబంధించిన 25 రకాల అవుషదాలు కూడా కనుగొన్నారు. ఈ అవుషదాలు ప్రకృ ఎతి సహజమైనవి, ఎంటువంటి రసాయనాలు అవసరం లేకుండా తయారు చేసుకోవచ్చు.

అందుకే మన భారతీయ సంస్కృఎతి ని గోసంస్కృఎతి అని కూడా అంటారు, గోవు యొక్క విశిష్టత ఎంతో అందుకే మన పూర్వీకులు మన పురాణాల లో ఎప్పుడో చెప్పారు.

అందుకే మన గోవు ని మనం రక్షించుకొందాం, మన సంస్కృఎతి ని మనం రక్షించుకొందాం. ఆరోగ్యం మరియు ఆనందం మన సొంతం

వాస్తు విజ్ఞానం

(గత సంచిక తరువాయి)

ఐదవ భాగం



19వ నక్షత్రం మూల:- మూలా కుప్య త్సేసరీ పంచ. ఐదు నక్షత్రములు అంకుశమువలె వుండును. నక్షత్ర చక్రానికి మూలం. దీనికి అధిపతి నిర్రుతి. దేవికి ప్రీతికరమైన నక్షత్రం. విజ్ఞానం వికసించ డానికి ఇది మంచి నక్షత్రం. బద్ధకం వలన సౌలభ్యకాంక్ష.

20. పూర్వాషాఢ. 21. **ఉత్తరాషాఢ:** పూర్వాషాఢ, ఉత్తరాషాఢ ద్వే ద్వే చౌకం. అంటే పూర్వాషాఢ, ఉత్తరాషాఢ ద్వారబంధమువలె నాలుగు నాలుగు నక్షత్రములుండును. పూర్వాషాఢ నక్షత్రానికి ఉదకములు అధిపతి. ఈ నక్షత్రం శుభకార్యాలకు మంచిది కాదు. అలాగే ఉత్తరాషాఢకు విశ్వదేవతలు అధిపతులు. ఈ నక్షత్రం శుభకార్యాలకు మంచిది.

మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ పాదం ధనస్సు.

మూల 1,2,3,4 పాదాలు, పూర్వాషాఢ 1,2,3,4 పాదాలు ఉత్తరాషాఢ 1వ పాదం ధనురాశిలో వుంటాయి.

ధనురాశికి శరాసనం, తౌక్షికం, మార్గణాసనం, చాపం, తూణీరం, బాణం, కోదండం, కార్ముకం అనేవి ధనురాశికి పర్యాయ పదాలు. ఈ రాశి ధనసు ఎక్కు పెట్టుచున్న మనుష్యుని స్వరూపము కలిగి వుంటుంది. ఈ రాశి జాతకులు లక్ష్యసాధన, వెనక్కి తిరగని నిర్ణయం కలిగి వుంటారు. తెలువుతో కూడిన పసువు అగ్నితత్వం, సత్వ గుణం కలిగి వుంటారు. గురువు ఈ రాశికి అధిపతి.

22. **శ్రవణ నక్షత్రం** :- శ్రవణే మత్స్యాకార త్రయం. మూడు నక్షత్రములు చేపవలె వుండును. శబ్దం స్వీకరించేది శ్రవణం. ఈ నక్షత్రానికి విష్ణువు అధిపతి. శ్రవణం చేయగలవాడే రక్షకుడు. వినడం నేర్చుకుంటె అడ్విన్ అవగలరు.

23.**ధనిష్ట** :- ధనిష్ఠ శీర్షాత్రయం. మూడు నక్షత్రములు మద్దెల ఆకారంలో వుంటాయి. ఈ నక్షత్రాధిపతి వసువు. వసువులు-సంపద. ధనసంబంధమైన కార్యాలు ధనిష్ఠలో చేస్తే మంచిది.

ఉత్తరాషాఢ త్రయో: శ్రవణం ధనిష్ఠార్థం మకరం

ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం 1,2,3,4 పాదాలు ధనిష్ఠ 1,2 పాదాలు మకర రాశిలో వుంటాయి.

మకర రాశి :- మృగం నక్రం, మృగాస్యం= లేడి మొగం కలది. ఇది మకర రాశి రూపాన్ని వర్ణిస్తుంది. మృగం, లేడి ఇవి కూడా ఆ రాశి ముఖాన్ని దృష్టిలో వుంచుకొని పెట్టిన పేర్లు. నక్రం, మకరం ఇవి ఆ రాశి ముఖేతర భాగాన్ని దృష్టిలో వుంచుకొని పెట్టిన పేర్లు.

ఈ రాశి ఆకారం లేడి ముఖంతో వున్న మొసలి వలె వుంటుంది. ఈ రాశి వారు మూర్ఖవు పనులు చేస్తుంటారు. పొడవు, రంగు తక్కువ. భూతత్వం, తమోగుణం. నలువుగా వుంటారు. శని ఈ రాశికి అధిపతి.

24వది. **శతభిషా నక్షత్రం** :- శతభిషక్ శతంతారా :

నూరు నక్షత్రములు పట్టణ ప్రాకారము వలె వుండును. అజైక పాదుడు ఈ నక్షత్రానికి అధిపతి. భిషక్ అంటే వైద్యం కనుక మందులు స్వీకరించడానికి ఈ నక్షత్రం మంచిది.

25. **పూర్వాభాద్ర** :- ద్వేద్వే ఖడ్గం.

పూర్వాభాద్రలో 2 నక్షత్రాలు ఉత్తరాభాద్రలో 2 నక్షత్రాలు మొత్తం 4 నక్షత్రాలు కలిసి పందిరిమంచం కోళ్ళవలె వుండును. వరుణుడు ఈ నక్షత్రానికి అధిపతి. నీళ్ళు యెక్కువ తాగేవారికి రోగాలు నశిస్తాయి.

ధనిష్ఠార్థం శతభిషం పూర్వాభాద్ర త్రయోః కుంభం.

ధనిష్ఠ 3,4 పాదాలు శతభిషం1,2,3,4 పాదాలు పూర్వాభాద్ర 1,2,3 పాదాలు కుంభ రాశిలో వుంటాయి.

కుంభరాశికి కుంభం, ఘటం, జలధరం, తోయధరం, హృద్రోగం అనేవి పర్యాయ పదాలైనవి.

జలధరం, తోయధరం అంటె నీటిని ధరించేది. కుంభం, ఘటం అంటే కుండ అని అర్థాలు వున్నాయి. కుంభరాశి కలిగించే రోగాలలో హృద్రోగం వుంది కనుక దీనిని కూడా ఆ రాశి పర్యాయ పదంగా స్వీకరించారు.

ఈ కుంభరాశి స్వరూపం కుండను ధరించిన పురుషుని వలె వుండును స్థిరం, బద్ధకం, పనిదొంగ, పని వాయిదా వేసే స్వభావం వుంటాయి. వాయుతత్వం, తమోగుణం, పసువు రంగు కలిగి వుంటారు. ఈ రాశ్యాధిపతి కూడా శనిభగవానుడే.

26. **ఉత్తరాభాద్ర** :- పైన పూర్వాభాద్రలో చెప్పినట్లె ద్వే ద్వే ఖడ్గం అని చెప్పుకున్నం కదా ఆ 2 నక్షత్రాలు దీనిలో 2 నక్షత్రాలు మొత్తం 4 నక్షత్రాలు కలిసి పందిరిమంచంకోళ్ళ వలె వుంటాయని. ఈ నక్షత్రాధి దేవత అహిర్భుధ్న్యుడు.

27. **రేవతి** :- మనం చెప్పుకున్న 27 నక్షత్రాలలో ఆఖరిది ఇది. రేవతీ మత్స్యాకార త్రయం. అనగ 3 నక్షత్రములు చేప ఆకారములో వుండును. వూషుడు అనే సూర్యుడు ఈ నక్షత్రాధిదేవత.

పూర్వాభాద్రా పాదం ఉత్తరాభాద్ర రేవత్యాంతం మీనం.

పూర్వాభాద్ర 4వ పాదము,ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదాలు, రేవతి 1,2,3,4 పాదాలు మీనరాశిలొ వుంటాయి.

ఈ రాశి నామౌచిత్యం మీనం- జాలరులచే హింసించబడేది. పర్యాయపదాలైన అనిమిషం - రెప్పపాటు లేనిది, మత్స్యం- ఎర మంసం తినాలనే కోరికతో హర్షించేది., ఝషం -చిన్నచేపలను హింసించేది, అండజం- గుడ్డు నుండి పుట్టినది, పృథు రోమ: - ముఖమునందు పొడుగు రోమాలు కలది, వారిజం-నీటియందు పుట్టినది అనే అర్థాలను బట్టి ఈ పదం చేపను తెల్పుతోంది. అంత్యం- రాశులలో చివర వున్న రాశి. ఈ పేర్లను బట్టి ఆయా రాశులలో పుట్టిన వారికి ఆ యా రాశుల నామాలకు సంబంధించిన కొన్ని లక్షణాలుండవచ్చు.

అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తున్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్

నిర్మాత కొడుకుతో లావణ్య ప్రేమాయణం



నటి లావణ్య త్రిపాఠి ప్రేమలో పడిందట. అది కూడా ఒక బడా నిర్మాత కొడుకుతో. ఇప్పటికే ఈ విషయం తెలుగు సినీపరిశ్రమలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. 2012 సంవత్సరంలో సినిమాల్లోకి వచ్చిన లావణ్య త్రిపాఠి చేసింది కొన్ని సినిమాలే అయినా తెలుగు సినీపరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. ఉత్తర్రపదేశ్‌కు చెందిన ఈ మోడల్ తెలుగును నేర్చేసుకుంది. అందరితో ఇప్పుడు తెలుగులోనే మాట్లాడుతోందట.

అయితే లావణ్య గత కొన్నినెలలుగా అల్లు శిరీష్తో ప్రేమలో పడినట్లు సినీవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఒక ఫంక్షన్‌కు వెళ్ళినప్పుడు వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించిందట. దీంతో ఇద్దరూ మెసేజ్‌లు, చాటింగ్, అప్పుడప్పుడు రెస్టారెంట్లలో కలవడంలాంటివి చేస్తున్నారట. సినీపరిశ్రమలో ఎవరెప్పుడు సన్నిహితంగా ఉంటారో చెప్పలేని పరిస్థితి. అయితే అల్లు శిరీష్కు పెద్దగా సినిమాలు లేవు. లావణ్య త్రిపాఠి చేతిలో మాత్రం ప్రస్తుతం తమిళంలో మూడు, తెలుగులో రెండు సినిమాలు ఉన్నాయి. దీంతో ఆమె ఎప్పుడూ బిజీగా ఉంటోంది.

అల్లు శిరీష్కు సినిమాలు లేకున్నా ఏ మాత్రం పట్టించుకోవడం లేదట లావణ్య. కొంత మంది స్నేహితులు శిరీష్ ఇంకా సినీపరిశ్రమలో నిలదొక్కుకోలేదని చెబుతున్నా పట్టించుకోవడం లేదట. అంతగా ప్రేమలో మునిగిపోయింది లావణ్య. వీరి ప్రేమ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదని అల్లు అరవింద్. సినిమా ఫీల్డ్‌లో ఇవన్నీ మామూలేనన్న భావనలో ఆయన ఉన్నారట. అయితే వీరిద్దరు నిజంగా ప్రేమించుకుంటే వీరి ప్రేమ పెళ్ళి వరకు పోతుందో లేకుంటే సగంలో ఆగిపోతుందా అన్నది వేచి చూడాల్సిందే.







భారత మాతకు జేజేలు



భారతమాతకు జేజేలు.. బంగరుభూమికి జేజేలు.. ఆసేతు హిమాచల సస్యశ్యామల జీవధాత్రికి జేజేలు..!!.

మనదేశం..మన సంస్కృతి..మన నాగరికత..మన కట్టుబాట్లు..మన ఆచార వ్యవహారాలు..మన వేదం..మన నాదం..వీటన్నిటికీ ఉన్న విలువ, గౌరవం ..అపారం..

"అన్ని ధర్మాలకీ అతీతమైన మానవతా ధర్మం మాసొంతం..అన్ని కట్టుబాట్లకీ శిఖరాగ్రాన నిలిచే కుటుంబవ్యవస్థ మామనుగడ..అన్ని సిద్ధాంతాలకీ తలమానికమైన అహింస మా నడత..అలాంటి పుణ్యభూమిలో– వేదభూమిలో – కర్మభూమిలో పుట్టిన నేను గర్వపడుతున్నాను... ఏదేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీతల్లి భూమి భారతిని .. నిలుపరా నీజాతి నిండు గౌరవం.. అదీ మాసంస్కృతి.. మాసంప్రదాయం..

మమ్మల్ని చూసి నేర్చుకోవాలి ఏ ప్రజైనా, ఏ దేశమైనా.! పొట్ట చేత పట్టుకుని నెలజీతం కోసం, భార్యాబిడ్డల్ని వదిలి పరాయి దేశంలో తలదాచుకుంటున్న నీకేం తెలుస్తుంది. రూధర్ ఈదేశ ఉత్కృష్టత గురించి ..ఔన్నత్యం గురించి...మమ్మల్ని చూసి నేర్చుకోవాలి. ఏ ప్రజైనా, ఏ దేశమైనా..తల్లి పొత్తిళ్లలో పసిపాల మొదలు.. కాటికి కాలు చాపే పండు ముసలి సైతం తమ ఊపిరి ధార పోయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇన్ని కోట్ల మంది నిట్టూర్పుల ప్రభంజనం ముందు నీ తెల్ల రాబందుల రాజ్యం కూలిపోక తప్పదు..తప్పదు..తప్పదు.."

ఇవి మన్యంవీరుడు, తెలుగు తేజం, విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు రూధర్ ఫర్డ్‌ను ఉద్దేశించి



పలికి న మాటలు కాదు తూటాలు. అదే స్ఫూర్తి, అదే ధ్యేయం ఇప్పుడు ప్రతీ భారతీయుడు గుండె నిండా నింపు కోవలసిన పరిస్థితి. వందేమాతరం అంటూ నినదించిన ఎందరో స్వాతంత్రవీరుల గాథలు నెమరువేసుకునే రోజు ఈ స్వాతంత్ర్యదినోత్సవం.

మువ్వన్నెల జెండాను చూసి ముగ్ధుడవ్వని భారతీయుడుండడు. అలాంటి అందమైన జెండాను తీర్చిదిద్దిన పింగళి వెంకయ్యకు ప్రతీ భారతీయుడు శిరస్సు వంచి నమోవాకాలు తెలియజేయాలి. స్వేఛ్ఛా భారతాన్ని భావితరాలకు అందివ్వాలనే తపనతో ఎంతో మంది స్వాతంత్యసంగ్రామంలో తమ ప్రాణాల్ని త్రుణప్రాయంగా అర్పించారు. అలా అశువులు భాసిన అనేక మంది యోధులలో ప్రథమస్థానంలో అల్లూరి సీతారామరాజు, కట్టబొమ్మన, కన్నెగంటి హనుమంతు, లాంటి తెలుగు వీరులు అనేకమంది ఉన్నారు. ప్రక్కవాడు బాధపడుతున్నా చూస్తూ జేబులోంచి రూపాయికూడా ఇవ్వడం నేర్పని తల్లితండ్రులు. స్వాతంత్ర్య సమరయోధులెవ్వరని ప్రశ్నిస్తే సినీమా ఆర్టిస్టుల పేర్లు చెబుతున్న చిన్నారులు. భగత్ సింగ్ , అల్లూరి , సుభాష్ చంద్రబోస్ లాంటి వాళ్లు మన దేశానికి అవసరం కానీ వాళ్ళంతా మాఇంటిలో కాదు పక్కింట్లో పుట్టాలని కోరుకునే స్వార్ధపూరిత వాతావరణాలు. ఇదిలా ఉంటే...ఈ ఆధునిక భారతంలో అకస్మాత్తుగా అందరికీ దేశభక్తి ఉప్పొంగింది. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో దేశభక్తికి సంబంధించిన అనేక వీడియోలు హల్‌చల్ చేస్తున్నాయి. భారతదేశం మొత్తం దేశభక్తితో ఉరకలు పెడుతోంది. దీనికి కారణం చైనా దురాక్రమణ. అందుకే రవి అస్తమిచని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ..అహింసాయుధంతో గడగడలాడించి తోకముడిచేలా చేసిన మహాత్ముని స్ఫూర్తితో మందుకు సాగాల్సిన సమయం. పొరుగు దేశం దుందుడుకు చర్యలతో ఇండయా–చైనా సరిహద్దులో యుద్ధమేఘాలు ఆవహించిన తరుణంలో వచ్చిన స్వాతంత్రయ దినోత్సవం..ప్రతిభారతీయుని గుండెల్ని పులకింప చేయాలి. మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకొని ..అవసరమైతే చేనా పీఛమడిచేందుకు మేం సిద్దంగా ఉన్నామన్న సంకేతాలు ప్రపంచానికి చాటాలి. శత్రుదేశాలకు సింహస్వప్నం కావాలి. అందుకే ఒక్కసారి స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రను నెమరేసుకుందాం.!

ప్రథమ స్వాతంత్రయ సంగ్రామం

1857 సిపాయిల తిరుగుబాటు ..దీనినే ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంగా పిలుస్తాం. (అంతకు ముందే మన తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా ఉయాల వాడలో నహసింహా రెడ్డి, తన అనుచరులతో బ్రిటిష్ వాళ్లకు ఎదురు తిరిగారు,. కాని అది చరిత్ర పుటల్లోకి ఎక్కలేదు.) తరువాత బ్రిటిష్ వారు తమను దోపిడీ చేస్తున్నారనే భావన భారతీయుల్లో మొదలైంది. ఇదే క్రమేణ జాతీయోద్యమంగా మారింది.1885లో భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవించడంతో వారికి తమ ఆశయాలను తీర్చే ఒక వేదిక ఏర్పడింది.

మితవాదం– అతివాదం

స్వాతంత్ర్య సంగ్రామంలో 1885 – 1905 మధ్యకాలాన్ని మితవాద యుగం. ఈ దశలో కీలక పాత్ర వహించిన జాతీయ నాయకులలో దాదాబాయ్ నౌరోజి గోపాలకృష్ణ గోఖలే, సురేంద్రనాథ్ బెనర్జీ, మహదేవ గోవింద రనడే తదితర కాంగ్రెస్ నేతలు ప్రార్ధన, విజ్ఞప్తి, నిరసన మొదలైన పద్ధతుల ద్వారా బ్రిటిష్ వారి విధానాలను వ్యతిరేకించేవారు.అంటే మితవాదం శాంతియుత, రాజ్యాంగబద్ధమైన పోరాటాన్ని సమర్ధించింది. ఇక 1905 – 1919 మధ్యకాలాన్ని అతివాదయుగం.ప్రజల నిరాశ, నిస్పృహలే అతివాద ఉద్యమానికి దారితీశాయి. 'పంజాబ్ సింహం'గా పేరొందిన లాలాలజపతిరాయ్, బాల గంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్ , అరవింద ఘోష్ తదితర నాయకలు కీలకపాత్ర పోషించారు. మితవాద నాయకుల్లో ఒకరైన దాదాబాద్ నౌరోజీ సుప్రసిద్ధరచన 'పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా' (1901)లో రూపొందించిన డ్రెయిన్ సిద్ధాంతం దేశభక్తులను తీవ్రంగా ఆకర్షించింది. మితవాదుల రాజ్యాంగబద్ధ ఆందోళన, అతివాదుల పరిమిత స్వాతంత్ర్య పోరాటాల పట్ల నమ్మకంలేని యువకులు విప్లవ మార్గంలో బ్రిటిష్ వారితో పోరాటానికి దిగారు. వీరిలో ఖుదీరాంబోస్, భుపేన్‌దత్తా, సూర్యసేన్, సావర్కర్ సోదరులు, అజిత్‌సింగ్, భగత్‌సింగ్, చంద్రశేఖర్ అజాద్ వంటివారు ముఖ్యులు. వీరు భారతదేశంలోనే కాక విదేశాలలో కూడా రహస్య సంఘాలను నెలకొల్పి వార్తాపత్రికలు, కరపత్రాల ద్వారా తమ భావాలను వ్యాప్తి చేశారు.

తెల్లదొరలకు సింహ స్వప్నం... సుభాష్ చంద్రబోస్...

స్వాంతంత్ర్య కోసం చేసిన పోరాట చివరిఘట్టంలో రెండో ప్రపంచ యుద్ధం జరుగుతున్న సమయంలో అప్పటి ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా అంతర్జాతీయ శక్తుల సహాయంతో అన్యదేశ మట్టిలో కాలూని భారత్ స్వాతంత్ర్య పోరాటంలో నిమగ్నమైన ఏకైక వీరుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా నేతాజీ జరిపిన పోరాటం ఆంగ్లేయులకు ముచ్చెమటలు పట్టించింది.

అహింస, సాత్వికమైన మార్గంలో మాత్రమే స్వాతంత్ర్యం లభించదని ఆయుధాలను చేతపట్టే స్వాతంత్ర్యాన్ని సాధించగలమనే నినాదాన్ని నేతాజీ సుభాష్ చంద్ర బోస్ లేవనెత్తారు. భారత్ ఆయుధాలతో సైనిక మార్గంలో పోరాడటం తెలుసని ప్రపంచానికి ఎత్తి చూపిన ఘనత నేతాజీకే చెందుతుంది. భారత స్వాతంత్ర్యోద్యమంలో సుభాష్ చంద్రబోస్ నాయకత్వంలోని అజాద్ హిందు ఫౌజ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. గాంధేయవాదం పట్ల నమ్మకంలేని సుభాష్ చంద్రబోస్ ప్రత్యక్ష పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం సాధ్యమని నమ్మాడు. అందుకోసం కలకత్తా నుంచి మారువేషంలో జర్మనీ చేరాడు. అజాద్ హింద్‌ఫౌజ్‌ను పటిష్టం చేసి జపాన్ సహకారంతో బ్రిటీష్ వారిపై ప్రత్యక్ష పోరాటం చేశాడు. భారత్ – బర్మా సరిహద్దులో బ్రిటీష్ సేనపై తొలుత విజయం సాధించినప్పటికీ రెండవ ప్రపంచయుద్ధంలో జపాన్ లొంగిపోవడంతో యుద్ధాన్ని మధ్యలోనే విరమించాల్సి వచ్చింది. తరువాత విమాన ప్రమాదంలో సుభాష్ చంద్రబోస్ మరణించినట్లు భావిస్తున్నారు.

అహింసే ఆయుధంగా..

1919లో గాంధీ భారతదేశ రాజకీయ రంగంలో అడుగుపెట్టడంతో స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో నూతనయుగం, గాంధీయుగం ప్రారంభమైంది. జాతిపితగా, అహింసావాదిగా, సత్యాగ్రహిగా,

గాంధీ–ఇర్విన్ ఒప్పందం ..

1931 మార్చిలో మహాత్మాగాంధీకి నాటి బ్రిటిష్ గవర్నర్ జనరల్ ఇర్విన్‌కు మధ్య జరిగిన ఒప్పందమే గాంధీ–ఇర్విన్ ఒప్పందం. ఈ ఒప్పందం ఫలితంగా శాసనోల్లంఘన ఉద్యమాన్ని కాంగ్రెస్‌పార్టీ విరమించుకుంది. లండన్‌లో జరిగే రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనడానికి కాంగ్రెస్ ఒప్పుకొంది. రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ ప్రతినిధిగా మహాత్మాగాంధి పాల్గొన్నారు. కానీ ఏవిధమైన ఫలితం లేకుండానే ఈ సమావేశాలు విఫలమయ్యాయి.

మానవతావాదిగా, హరిజనోద్ధారకుడిగా, దీనజనబాంధవుడిగా పేరు ప్రఖ్యాతులు పొందిన మహాత్ముడు శాంతియుత మార్గంలో స్వరాజ్యాన్ని సంపాదించి ప్రపంచ చరిత్రలో ఒక విశిష్ఠ స్థానాన్ని పొందాడు. గోఖలే పిలుపు మేరకు 1915లో భారతదేశానికి వచ్చి కాంగ్రెస్‌లో చేరారు. అతివాద కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తగా అడుగుపెట్టిన గాంధీ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. జూభారత స్వాతంత్ర్య ఉద్యమానికి గాంధీజీ నిర్మాణకర్త. శాంతి, అహింసా మార్గంలో శక్తివంతమైన విప్లవాన్ని నడిపి, గోఖలేను తన రాజకీయ గురువుగా ప్రకటించుకున్నారు. భారతదేశ చరిత్రలో మహాత్ముడు సత్యం, అహింసల ఆధారంగా రూపొందించిన సత్యాగ్రహ ఆయుధంతో నడిపిన తొలి ఉద్యమం చంపారన్ నీలిమందు రైతుల ఉద్యమం. రెండోది గుజరాత్‌లోని ఖేడా జిల్లాలోని కన్‌బీ–పతిదార్ రైతులకు సంబంధించింది. రెండు నెలలపాటు ఖేడా ప్రజలు శాంతియుత పోరాటం నడిపారు. చివరకు భూమిశిస్తు రేటును తగ్గించారు. గాంధీకృషి ఫలించి ఉద్యమం సఫలమైంది. అయితే పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ పట్టణంలో జలియన్‌వాలాబాగ్‌లో ఏప్రిల్ 13, 1919న జరిగిన క్రూరమైన, హింసాత్మక సంఘటన భారత స్వాతంత్ర్యోద్యమానికి నూతన మలుపునిచ్చింది. జలియన్‌వాలాబాగ్‌లో ఏర్పాటయిన శాంతియుత బహిరంగసభ సమావేశానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఆ సమావేశంలో నిర్దాక్షిణ్యంగా అమాయక ప్రజలపై కాల్పులు జరిపించారు. చాలామంది ప్రాణాలు వదిలారు. వందలమంది గాయపడ్డారు.

సహాయ నిరాకరణోద్యమం..

భారతదేశంలో అడుగుపెట్టిన తర్వాత గాంధీ బ్రిటిష్ వారి విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన తొలి గొప్ప ఉద్యమం సహాయనిరాకరణోద్యమం. ఈ ఉద్యమం ఆగస్ట్ 1, 1920 నుంచి ఫిబ్రవరి 12, 1922వరకు కొనసాగింది. ఉద్యమకాలంలో రాజకీయంగా ప్రజలు మేల్కొన్నారు. స్వరాజ్యం తమ జన్మహక్కుఅని, దానిని సంపాదించడం తమ కర్తవ్యమని అది లభించేవరకు తమ ప్రయత్నాలను విరమించరాదని గ్రహించారు. పోలీసులన్నా, ప్రభుత్వమన్నా, శిక్షలన్నా, జైళ్లన్నా భయంపోయింది. సహాయ నిరాకరణోద్యమం సందర్భంగా ఈ కింది కార్యక్రమాలను చేపట్టారు.

చౌరీ చౌరా ఘటన

స్వతంత్ర సమరాన్ని మరో మలుపు తిప్పిన ఘటన చౌరీచౌరా. ఫిబ్రవరి 5, 1922న ఉత్తర ప్రదేశ్‌లోని చౌరీచౌరా గ్రామంలో కోపోద్రిక్తులైన ప్రజలు రోడ్డు పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్‌లో సబ్–ఇన్‌స్పెక్టర్‌ను, 21మంది పోలీసులను బంధించి స్టేషన్‌కు నిప్పంటించారు. అహింసా మార్గంలో జరుగుతున్న ఉద్యమం హింసాత్మకంగా మారడంతో చలించిన గాంధీజీ ఉద్యమాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ కమిటీని కోరారు. ఆయన సలహా మేరకు 1922 ఫిబ్రవరి 12నుండి ఉద్యమం నిలిపేశారు. మార్చి 13న గాంధీజీని అరెస్టు చేసి 6 సంవత్సరాలు జైలుశిక్ష విధించారు. సహాయనిరాకరణోద్యమం ఫలితంగా మొట్టమొదటి సారిగా సమాజంలోని అన్ని వర్గాల వారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. జాతీయోద్యమ భావన మారుమూల ప్రాంతాలకు సైతం వ్యాపించింది.



హిందూ, ముస్లిం ఐక్యత ఈ ఉద్యమ కాలంలో చెప్పుకోదగ్గ ప్రధానాంశం. చౌరీచౌరా సంఘటనలో అరెస్టయిన గాంధీజీ 1928లో విడుదలై తిరిగి క్రియాశీల రాజకీయాల్లో ప్రవేశించారు. 1929 లాహోర్ సమావేశంలో 'సంపూర్ణ స్వరాజ్యం' కాంగ్రెస్ లక్ష్యంగా తీర్మానించగా, డిసెంబర్ 31న త్రివర్ణ పతాకాన్ని జాతీయజెండాగా ఎగురవేశారు. 1930 జనవరి 26న దేశవ్యాప్తంగా ప్రథమ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వం ఉప్పు తయారుచేయడం నేరంగా ప్రకటించి ఉప్పుపై పన్ను రెట్టింపు చేసింది. ఈ నిబంధనకు వ్యతిరేకంగా గాంధీ ఉప్పు చట్టాలను ధిక్కరించారు. దండి అనేది గుజరాత్‌లో సముద్రతీరంలో గల గ్రామం. శాసనోల్లంఘన ఉద్యమ ప్రథమ కార్యక్రమంగా 78మంది సత్యాగ్రహులతో సబర్మతీ ఆశ్రమం నుండి 1920 మార్చి 12వ తేదీన కాలినడకన దండి గ్రామం చేరుకున్నారు గాంధీజీ. దారి పొడవునా ప్రజలు గాంధీజీ బృందానికి స్వాగతం పలి కారు. ప్రజల్లో ఉవ్వెత్తున ఎగసిన దేశభక్తి జ్వాలలు బ్రిటిష్ ప్రభుత్వాన్ని కలవర పరచాయి.

గాంధీ–ఇర్విన్ ఒప్పందం ..

1931 మార్చిలో మహాత్మాగాంధీకి నాటి బ్రిటిష్ గవర్నర్ జనరల్ ఇర్విన్‌కు మధ్య జరిగిన ఒప్పందమే గాంధీ–ఇర్విన్ ఒప్పందం. ఈ ఒప్పందం ఫలితంగా శాసనోల్లంఘన ఉద్యమాన్ని కాంగ్రెస్‌పార్టీ విరమించుకుంది. లండన్‌లో జరిగే రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనడానికి కాంగ్రెస్ ఒప్పుకొంది. రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ ప్రతినిధిగా మహాత్మా గాంధి పాల్గొన్నారు. కానీ ఏవిధమైన ఫలితం లేకుండానే ఈ సమావేశాలు విఫలమయ్యాయి.



పూనా ఒడంబడిక....

బ్రిటిష్ ప్రభుత్వం తమ 'విభజించు–పాలించు' విధానం ఆధారంగా నిమ్నజాతులకు ప్రత్యేక నియోజక వర్గాలు కేటాయిస్తామని ప్రకటించింది. ఇది తమకు అంగీకారం కాదంటూ గాంధీజీ ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభిం చారు. మధ్యవర్తుల ప్రమేయంతో గాంధీ– అంబేద్కర్ మధ్య సెప్టెంబర్ 24, 1932లో కుదిరిన ఒప్పందమే 'పూనా ఒడంబడిక

క్రిప్స్ రాయబారం...

రెండవ ప్రపంచయుద్ధంలో మిత్రపక్షాలు బాగా నష్టపోయాయి. ముఖ్యంగా బ్రిటిష్ వారి పరిస్థితి దయనీయంగా మారింది. ఇట్టి పరిస్థితులలో భారతదేశ ప్రజల, నాయకుల సహకారం తమకు అవసరమని భావించిన బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలతో సర్‌స్టాఫర్డ్ క్రిప్స్‌ను రాయబారిగా పంపింది. దీని ప్రకారం బ్రిటిష్ పభుత్వానికి అండగా నిలబడితే యుద్ధానంతరం భారతదేశానికి అధినివేశ ప్రతిపత్తిని కల్పిస్తారు. ఈ ప్రతిపాదనలను గాంధీతో పాటు నాయకులందరూ తిరస్కరించారు. 'దివాలా తీస్తున్న బ్యాంకుకు ముందు తేదీ వేసిన చెక్కు'లాంటివని క్రిప్స్ ప్రతిపాదనను గాంధీ విమర్శించారు.

క్విటి ఇండియా ఉద్యం

భారత స్వాతంత్ర్య సమరంలో చివరి ఘట్టం 'క్విట్ ఇండియా' ఉద్యమం. కాం గ్రెస్ వర్కింగ్ కమిటి 1942 ఆగస్ట్‌లో బొంబాయిలో సమావేశమై భారతదేశం నుండి బ్రిటిష్ వారు తక్షణం వైదొలగాలని, అందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చింది. గాంధీజీ డూ ఆర్ డై అని ప్రకటించారు. దీనినే 'క్విట్ ఇం డియా ఉద్యమం' అంటారు. ఉద్యమం ప్రారంభించాలనే ప్రకటన వెలువడిందే తడవుగా గాంధీజీని, ఇతర నాయకులను అరెస్ట్ చేయడంతో కోపోద్రిక్తులైన ప్రజలు గుంపులు, గుంపులుగా వెళ్లి ప్రభుత్వ ఆఫీసులపై, ఆస్తులపై విధ్వంస్వం సృష్టిం చారు. ఉద్యమం హింసాయుతంగా సాగటంతో ఏమీ సాధించకుండానే చల్లారిపోయింది. తిరుగుబాటును అణచివేయడంలో బ్రిటిష్‌వారు సఫలమైనప్పటికీ తాము ఎక్కువకాలం భారతదేశాన్ని పరలిపాలించలేమనే సంగతి అర్థమయింది. మౌంట్ బాటన్ ప్రణాళిక ప్రకారం 1947లో భారతదేశం, పాకిస్థాన్‌లకు స్వాతంత్ర్య తీర్మానం చేస్తూ ఒక ప్రణాళిక సిద్ధమైంది. దీని ప్రకారం 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం లభించింది. ఈ విధంగా ఎందరో మహనీయుల ఫలితాల త్యాగం ఫలితంగా మనం నేడు స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నాం. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆ మహనీయులందరికీ నివాళులర్పిద్దాం.

మువ్వన్నెల జెండా సాక్షిగా..

స్వాతంత్ర్య దినోత్సవ శుభదినాన... గగనంలో రివ్వు రివ్వున ఎగిరే ముచ్చటైన మువ్వన్నెల జెండాయే, భారతమాత చేతిలో ఆయుధమైన భారతీయులకు రక్షణనిస్తుంది. అయితే దేశానికి గర్వకారణమైన జెండాను రూపొందించింది మాత్రం తెలుగు వాడు కావడం విశేషం. మనదేశం తెల్లదొరల పాలనలో ఉన్న సమయంలో దేశంలోని వివిధ కార్యాలయాలపై బ్రిటీష్ దేశ యూనియన్ జాక్ జెండాలు ఎగురవేస్తుండేవారు.

అలనాటి తారలు



జయప్రద

తెలుగు సినీరంగములో జయప్రద లేదా జయప్రదగా పరిచితురాలైన లలితారాణి ప్రముఖ నటి. జయప్రద 1962 ఏప్రిల్ 3 న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని రాజమండ్రిలో ఒక మధ్యతరగతి కుటుంబములో కృష్ణ, నీలవేణి దంపతులకు జన్మించింది. 4 ఏళ్ల వయసులో పాఠశాలలో ఒక నాట్య ప్రదర్శన చేస్తుండగా చూసిన సినీ నటుడు ఎం.ప్రభాకరరెడ్డి....1976లో విడుదలైన భూమి కోసం సినిమాలో మూడు నిమిషాలు నిడివికల ఒక పాట ద్వారా ఈమెను చిత్రసీమకు పరిచయం చేశాడు. లలితారాణి పేరును జయప్రదగా మార్చేశారు. అలా మొదలైన ఈమె సినీ ప్రస్థానం 2005 వరకు మూడు దశాబ్దాలలో తెలుగు, తమిళం, మలయాళము, కన్నడ, హిందీ మరియు బెంగాలి భాషల్లో నిరాఘాటంగా సాగింది. 300కు పైగా సినిమాలలో నటించింది. 1986 జూన్ 22 న సినీనిర్మాత శ్రీకాంత్ నహతాను వివాహమాడినది. నందమూరి తారక రామారావు ఆహ్వానముతో 1994 అక్టోబర్ 10 న తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయరంగ ప్రవేశము చేసింది. ఆ తర్వాత చంద్రబాబు నాయుడు పక్షంలో చేరి తెలుగు దేశము పార్టీ యొక్క మహిళా విభాగమునకు అధ్యక్షురాలైరది. 1996 ఏప్రిల్ లో తెలుగుదేశం పార్టీ తరఫున రాజ్యసభకు ఎన్నికైనది. ఆ తరువాత పార్టీ నాయకులతో వచ్చిన గొడవల వలన తెలుగు దేశము పార్టీకి రాజీనామా చేసి జయప్రద ములాయం సింగ్ యాదవ్ యొక్క సమాజ్‌వాదీ పార్టీలో చేరి ఆంధ్ర నా జన్మ భూమి కానీ ఉత్తర ప్రదేశ్ నా కర్మభూమి అన్న నినాదముతో ఉత్తర ప్రదేశ్ లోని రాంపూర్ నియోజవర్గము నుండి 2004 మే 13 న లోక్ సభకు ఎన్నికైనది.రాజకీయ రంగప్రవేశంతో సినిమాలకు దూరంగా ఉన్నా..అప్పుడప్పుడు వెండి తెరపై మెరుస్తూనే ఉంది. తెరమరుగైన జయప్రద ప్రజలకు మాత్రం దూరం కాలేదు.

వై.విజయ..

ఎనిగండ్ల విజయ అలియాస్ వై.విజయ తెలుగు సినిమా నటి మరియు నృత్య కళాకారిణి. ఈమె మొదటి చిత్రం 1970లో విడుదలైన తల్లితండ్రులు. ఎన్టీఆర్ సరసన శ్రీకృష్ణ సత్య అనే సినిమాలో కథానాయికగా నటించింది. శోభన్‌బాబు సరసన కూడా కథానాయికగా నటించింది. ఇప్పటి వరకు 1000 కి పైగా చిత్రాలలో నటించింది.

ఆమె తండ్రి ఎనిగండ్ల జ్ఞానయ్య, తల్లి బాలమ్మ.ఈమె తండ్రి సహకార శాఖలో పనిచేస్తుండటంతో వీరి కుటుంబం ఒకచోట స్థిరంగా ఉండేదికాదు. ఆయన కర్నూలు లో పనిచేస్తున్నపుడు వై. విజయ అక్కడే జన్మించింది. తర్వాత ఆయనకు కడప కు బదిలీ కావడంతో విజయ బాల్యమంతా కడప లోనే గడిచింది. వెంపటి చినసత్యం దగ్గర నాట్యం నేర్చుకుంటూ ఉండగానే సినిమాలో అవకాశం వచ్చింది. దాదావు 280 తమిళ సినిమాల్లో నటించింది. కొన్ని కన్నడ, మలయాళ, హిందీ సినిమాల్లో కూడా నటించింది. ప్రస్తుతం విజయ తన కుటుంబంతో కలిసి చెన్నై నగరములో స్థిరపడింది. ఈమధ్య కొన్ని టీవీ ధారావాహికలో కూడా నటిస్తోంది. మా పల్లెలో గోపాలుడు చిత్రంలోని వేశ్య పాత్ర ఈమెకు పేరు తెచ్చింది. కథా నాయికగా చిత్రరంగంలోకి ప్రవేశించినా చివరికి సహాయ నటి గా స్థిర పడింది. ఎక్కువగా శృంగార రస పాత్రలను చేసింది. కొన్ని హాస్య ప్రధాన పాత్రలను కూడా పోషించింది. 2001 లో వచ్చిన బడ్జెట్ పద్మనాభం మూవీ తరువాత విజయ ఎక్కడా కనిపించలేదు...



తనకి తాను యజమాని కాలేని మనిషి ఎన్నటికీ స్వతంత్రుడు కాలేడు - ఎపిక్టెటస్

కథ



నువ్వు + నేను = ప్రేమ

- నరెద్దుల రాజారెడ్డి

కళ్లు జిగేలు మనగానే తత్తరపడ్డావా...? ఇంచుమించు అలాంటిదే..కానీ..ఆ మెరుపుకు మబ్బులు కమ్మేయి... ఇది నిజమా? లేక నా భ్రమా? హఠాత్తుగా వెన్నెలమ్మ దిగివస్తే..ఇది ఆశ్చర్యమా? లేక ప్రళయమా? అంతా అయోమయం! అది ఒక సుందరి రూపం... బ్రహ్మ మలచిన సుందరాకార వదన తేజోమయం... పురుషునికి ప్రేరణ కలిగించే రూపం... రంభా ఊర్వశులకు అతీతమైన ఈ ముగ్ధమనోహర రూపాన్ని చూసి... వారికి అసూయ కలిగిందేమో... దివినుండి భువికి నెట్టి వేసారు కాబోలు... పట్టణం నడిబొడ్డున వాలింది ఈ మెరుపుతీగ.

అవి చక్షువులా..? కాదు... ఈ చరాచర సృష్టిలో లేని పుష్పములు... అవి బుగ్గలా..? కానేకాదు... నిగనిగల పసిడి మొగ్గలు..అవి అధరములా...? అరెరే కాదు... తేనే పట్టులు... అవి కురులా...? కాదు నల్లని మబ్బులు... ఆమె నడుము ఒంపులు... తిరుమల కొండ మలుపుల్లా లేవూ...? ఆమె నడకలు చూస్తే..హంస అసూయపడదా..? ఆ కాళ్ళమువ్వల సవ్వడికి... నా గొంతు శృతి పలికింది.. నా కళ్ళే కాదు సుమా..! అందరి కళ్ళు ఆ సుందరిపైనే...

అడుగులో అడుగు కలిపాను... కర్నూలు బస్సు ఎక్కేసింది... ఆమెతో బాటే నేను ఎక్కేసాను... "కర్నూలుకు ఒక టికెట్ ఇవ్వండి" అవి పలుకులా..? కాదు, కోకిల పాటలు... నేను ఒక టికెట్ తీసేసా... పక్క సీట్లో ముసలావిడ జతలో కూర్చుంది... 'ఆ ముసలావిడ నేనే గనక అయివుంటే ఎంత బాగుండేది..' అని నా మనసు అనుకోగానే... 'ఆ వయసులో ఎంజాయ్ ఏంట్రా వెధవా...' అంటూ నా అంతరాత్మ తిట్టింది... పక్క సీట్లో కూర్చున్నాను. పేరు కనుక్కోవాలి... ఊరు తెలుసుకోవాలి... మాట కలుపుకోవాలి... మనసు తెలుపుకొని మనువాడుకుంటే... నా అంతటి మగోడు ఈ సీమలో వుంటాడా..? వుండదు.

"అమ్మాయ్ నీ పేరేంటీ..?" నేనే ముందుగా అడగాల్సిన ప్రశ్న ముసలావిడే అడిగేసింది. 'నవ్య' అంది... ఈ అందానికి ఈ పేరు తగదేమో... ఇదినా ఒపీనియన్.. "మీ ఊరేది"... ఇది కూడా నేనే అడగాల్సింది... ముసలావిడే అడిగేసింది. "కర్నూలు పక్క చిన్న పల్లె..." ఆహా... ఆ పల్లె... మా పల్లి అయి వుంటే ఎంత బాగుండు... ఎంత అదృష్టం చేసిందో ఆ పల్లె...

"మీ నాన్నగారు ఏం పని చేస్తారు?" నోట్లో వక్కాకు పక్కిటి మారుస్తూనే... పుట్టు పుర్వోత్తరాలన్ని అడిగేటట్లుంది ముస ల్ది...నేను అడగటానికి ఇంకేం మిగులుంది."గుళ్ళకి రాయి మలుస్తాడు" అంది నవ్య..ఈ రాయలసీమలో రాయల్ ఫ్యామిలి వీళ్ళదే అయివుంటుంది అనుకున్నాను... రాళ్లు కొట్టే ఫ్యామిలీనా...? ఔన్లే... రాళ్ళతో ఎన్ని అందమైన శిల్పాలు మలచకూడదు..! వీళ్ళ ఇంటికి ఈవిడే ఓ పాలరాతి శిల్పం.

"ఏం చదువుకున్నావ్..?" ముసలావిడకు ఇవన్ని అవసరమా? అంటూ లోలోనే తిట్టుకున్నాను... "బి.కాం. కంప్యూటర్" అంది నవ్య... వున్న ఒక్క ఛాన్సు అడిగేసింది... పరిచయానికి కావాల్సిన ఆ నాలుగు ప్రశ్నలు ముసల్దే అడిగేసింది... ఇంకేం మిగులుంది బొంద! ముసల్ది బస్సు దిగి వెళ్ళిపోతే సీటు మిగులుతుంది... ఎక్కడ దిగి చస్తుందో... లోలోనే నసుక్కోక తప్పలేదు... ఎలాగైనా ముసలావిడ్ని రిక్వెస్ట్ చేసుకోవాలి.

"అవ్వ... మీదేవూరు..." దీర్ఘిస్తూ అడిగాను... "బండమీద పల్లి నాయనా..." అనగానే 'బండ క్రిందవున్నా బాగుండు..' అనుకున్నా లోలోన... "తాతగారు బాగున్నారా..?" చిరు మందహాసంతో అడగక తప్పలేదు... చటుక్కన నా వైపు తిరిగింది... ముఖాన బొట్టులేదు... తాతయ్య బకెట్ లాగి తన్నేసినట్టున్నాడు... "పోయాడు" అనేసింది ముఖం మీదే ముసల్ది... 'పోయాడా? పంపిం చావా..?' ఇది నా మనసులో మాట.. పైకి అంటే ఏమైనావుందా.. పుక్కి ట్లో ఒక్కాకు నా ముఖం మీద వుంచదామరి..!

"ఎక్కడ దిగాలవ్వ..." అడగక తప్పలేదు.. "హైదరాబాదు వెళ్ళాలి..." అంది... అంతే నా గొంతులో వెలక్కాయ పడ్డట్టు అయ్యింది. ఇక ప్రయోజనం లేదు. రూటు మార్చాల్సిందే... "వాంతి వచ్చేటట్టుంది... ఆ పక్క కాస్త సీటు ఇస్తే..." అంటే ఆగిపోయాను... "నీ పక్కన కూర్చున్న అతన్ని ఈ పక్కకు రమ్మని చెప్పి... నువ్వు ఆ పక్కన కూర్చో..." అమ్మ నాయవ్వే... ముసలిబుర్రకి ఇంత పదను వుందా అనుకున్నాను... "ఆయన పరిస్థితి అలా గే వుం దవ్వ...బస్సెక్కిన దగ్గర్నుంచి రెండుసార్లు వాంతి చేసుడు పాపం..." అనగానే టక్కున కన్నులు పెద్దవి చేసి నా వైపు చూసాడు నా పక్కన కూర్చున్న అతను. తిన్నగా కన్నుకదిపి అతని కోపాన్ని అని చేసాను.

ఏం చేద్దాం... అందమైన పువ్వుని అందుకోవాలంటే... అబద్దం ఆడాలిమరి.. "అలాగే రా నాయన" అనగానే "మాయవ్వే..." అంటూ మెచ్చుకొని... చకామని లేచి అవ్వ సీట్లోకెళ్ళి నవ్య పక్కనే అసీనమయ్యాను.

బస్సు వేగంగా వెళ్తోంది... గాలికి ఓని నా చేతిని అప్పుడప్పుడు తాకుతుంటే... ఈ జన్మకి ఈ స్పర్శచాలనుకున్నాను... ఎంత తిప్పుకుందామన్న నా కళ్ళు కలువరేఖల్లాంటి ఆమె చెవి కొనలను కోరి కోరి చూస్తున్నాయి... "అబ్బాయ్... వాంతి కాలేదా?" ముసలావిడ ప్రశ్నకి చిరాకేసింది. 'నీకు విరోచనాలు అయినా బాగుండు పానకంలో పుడకలా నీ నస ఒకటి...' మనసులో అనుకొని, కిటికీ వంక తలపెట్టి బలవంతపువాంతి చేసుకున్నట్టు నటించాను. ఇది ఒకందుకు మేలైంది... నవ్య దగ్గర వాటర్ బాటిల్ వుంది. ఆమెను మాట్లాడ్డానికి మంచి తరుణోపాయం దొరికింది.

"ఎక్స్‌క్యూజ్‌మీ... వాటర్ బాటిల్ ఇస్తారా..." ముక్తసరి కంఠంతో అడిగాను. "తీసుకోండి" అంటూ అందించింది నవ్య... రన్నింగ్ రేస్‌లో ఫస్ట్ వచ్చినందుకు మా ప్రిన్సిపాల్ నాకు గోల్డ్‌కప్ అందించినప్పుడు కూడా ఇంత సంతోషం లేదు. అందుకొని నోరు శుభ్రం చేసుకున్నట్టు నటించాను. వెనక్కి ఇస్తూ "థ్యాంక్స్" అనిన నా మాటకు "పరవాలేదు" అనిన నవ్య మాటతో నా ముఖం సంతోషంతో విచ్చుకుంది.

బస్సు ఆగిపోయిందా? లేదు.. డ్రైవరే అపేసాడు. పక్కనే హోటల్, అందరూ వెళ్తున్నారు... నవ్య కూడా లేచి ముందుకు కదిలింది... నేను కూడా వెళ్ళాను. ముసల్ది మాత్రం ముడుచుకొని అక్కడే కూర్చుంది. అడ్డు తొలిగిందిలే అనుకున్నాను. హోటల్‌లో నేను నవ్య ఒకే టేబుల్‌లో ముఖాముఖిగా కూర్చున్నాం... సర్వర్ వచ్చి ముందుగా నవ్యనే అడిగాడు. "రెండు ఇడ్లీ" అనేసింది... నా వైపు తిరిగి 'ఏమీ' అన్నట్టు చూసాడు.. "నాక్కూడ అంతే..." అనేసాను. ఓరకం టిగా నా వైపు చూసింది నవ్య... అబ్బా! అది చూపా? కాదు వలపు బాణం...నా గుండెల్లో గుచ్చుకుందనుకో... తినటంలో సమానంగా వచ్చాను.. బిల్లు చెల్లించాక బస్సెక్కాం.

"అబ్బాయ్ వాంతులు తగ్గిపోయాయా...?" ఈ ముసల్ది ఒకతి నా ప్రాణానికి... "అబ్బే... లేదవ్వ... బస్సుకదిల్తే మొదలవుతాయి..." అంటూ కూర్చున్నాను... "ఇంతకూ నీ పేరేంటీ" పరిచయం చేసుకొనేటప్పుడు నవ్య నన్ను అడగాల్సిన ప్రశ్న ఇది. ముసలావిడే అడిగేసింది. "గోపి" అన్నాను. ఆ గోపాలునికి పదహారు వేల మంది గోపికలు... ఈ గోపికి ఒక్క అమ్మాయి కోసం ఇన్ని తిప్పలు...

బ్యాగ్‌లో నుంచి పుస్తకం తీసింది నవ్య..పుస్తకంలో ఒక్కొక్క పేజీ తిరుగుతున్నాయి... ఆమె వ్రేళ్ళు.... అవి వ్రేళ్ళా...? కాదు పాలరాతి పలకాలు... ఎంత నునుపుగా వున్నాయి... బస్సు కదిలింది... తీక్షణంగా నవ్య వైపే చూస్తున్నాను... పచ్చని పైర్లను... ప్రకృతి అందాల్ని... అమ్మాయి సొగసుని... చూసే ప్రతి వారిలోను ఒక కవి ఉద్భవిస్తాడు... నేను కవిని కాను... ఆమె ముఖవర్చస్సును చూడగానే...

నాలో కవి నిద్రలేచాడు... మనసులోనే కవితను అల్లుకున్నాను. నవవసంతపు చిగురుల... నవ మోహన రాగంలా... నవ జీవన సౌందర్య లహరిలో... పల్లవి చరణములు నీవు కావా.... అవి అధరములా ... కాదు అమృత భాండములు... అవి చూపులా... కానేకాదు... వశీకరణ కాంతుల... ఈ జన్మకు ఈ స్పర్శచాలు నవ్య... వచ్చే జన్మకు అర్ధనారీశ్వరుల్లా జీవిద్దాం...

'ఆహా! నేనెంతటి కవిసార్వభౌమున్ని...' నాకు నేనే పొగడుకున్నాను... అందాన్ని అందుకోవటానికి ఆరు సముద్రాలైనా ఈదగలం...బస్సు మళ్ళీ ఆగింది... చిల్లర వ్యాపారస్తు లు బెల్లానికి ఈగలు ముసిరినట్టు బస్సు చుట్టూ మూగారు.. "ఐస్... ఐస్... అంటూ వచ్చాడు ఒక పిల్లాడు... "ఐస్ తింటారా...?" అని అడిగా డు మెల్లగ... "అబ్బే వద్దులేండి... ఐస్ తినను జలుబు చేస్తుంది..." అంటే నవ్య మాట ముగియకముందే "నాక్కూడా అంతేనండి" అని మాట కలిపేసాను... అంతే ఓరకంటగా చూసింది... "బిస్కెట్ బిస్కెట్" అంటూ వచ్చాడు ఒకతను... "బెస్కెట్ తింటారా..?" నాది నోరా..? కాదు పారే సెల ఏరు... ఏరు నిలుస్తుందేమోగాని... వాగే నా నోరు నిలవదుగాక నిలవదు... "వద్దులేండి" అనేసింది నవ్య... "పరవాలేదులేండి" అంటూ ఒక ప్యాకెట్ కొనుగోలు చేసి ఇద్దరం తింటూ కూర్చున్నాం...

నవ్య ఒడిలో ఒదిగివున్న పుస్తకం వైపు మరలాయి నా చూపులు "పుస్తకం ఇస్తారా..." అని అడగటం పూర్తి కాక మునుపే టపీమని పుస్తకం అందించింది. అది ప్రేమ రసా కావ్యం ఆహా... ఎంత అద్భుతంగా వర్ణించాడు కవి.. అంటే నవ్యకు నవలల పిచ్చి వుందన్న మాట... "మీరు ఇలాంటి నవలల ఎక్కువ చదువుతుంటారా?" అడిగిన నా ప్రశ్నకు 'ఔను' అన్నట్టు తల ఆడించింది.. నోటి దురద వూరకనే పో తుందా.. "నేను కూడా అంతేనండి" అనేసాను. 'వీడెవర్రా బాబు' అనుకుందేమో ఈసారి కాస్త కటువుగా చూసింది... డీసెంట్‌గా పుస్తకం చదవటం మొదలు పెట్టాను.


బస్సు ఆగింది... అందరూ దిగేసారు... నవ్య క్రిందకు కాలు పెట్టిందో లేదో... "హాయ్ నవ్య.., ఎలా వున్నావ్..," అంటూ ఒకరు "ఎన్నాళ్ళయిందే నిన్ను చూసి" అంటూ మరొకరు, తన ఫ్రెండ్స్ అందరూ చుట్టుముట్టారు... కోడి పిల్లను డేగ తన్నుకుపోయినట్టు... నవ్యను నాకు కనిపించకుండా ఎక్కడ తన్నుకు పోతారోనని... కంగారు పడ్డాను. అలా వాళ్ళు మాట్లాడుకొంటూ... ముందుకు వెళుతుంటే... గాలికి చెదిరిపోతున్న జుత్తును సవరించుకొంటూ... కాస్త దూరంగా వారి వెనుక నడుస్తున్నాను...

"అరే అబ్బాయ్... ఈ బ్యాగు కాస్త మోస్తావా..." వెనక నుండి ముసలావిడ గోడు 'నీవు చచ్చాక... నీ పాడి మోయమన్న మో స్తాను గానీ... ఇప్పట్లో ఈ బ్యాగు మోయలేను...' మనసులో అనుకొంటూ... ఏమీ వినపడ్డట్టు ముందుకు కదిలాను..

ఎలాగైనా నవ్యను అనుసరించాలి... పరిచయం ఇంకా పెంచుకోవాలి... ఈ వాతావరణంలో ఇవన్ని సాధ్యమేనా? పట్టుదల వుంటే కానిది లేదు... ఎప్పుడో చిన్నప్పుడు చదువుకున్న పాఠం మనసుకొచ్చింది... దాన్ని ఆధారం చేసుకొని, ధైర్యంగా ముందుకు కది

మిగతా వచ్చే వారం


సూర్య బుడత



దారిని చూపండి



రంగులు వేయండి




Different Seasons




తేడాలు గుర్తించండి





చుక్కలు కలపండి



జీవితం బరువు బాధ్యతలను ఆనందంతో వహించడం నేర్చుకోవాలి. -శ్రీమద్భాగవతం

వాత్సాయన

గట్టిగా హత్తుకోవడం గర్భధారణలో సాయపడుతుందా?

కౌగిలించుకోవడం, గర్భధారణకి ఏమన్నా సంబంధ ముందా? గర్భం దాల్చాలంటే కౌగిలించుకోవడం అవస రమా? పైపైన చూడటానికి గర్భానికి వీర్యం, అండం కలవ టమే ముఖ్యం. కానీ అనేక ఇతర కారణాలు కూడా ఇది త్వరగా, సులువుగా జరగటానికి సాయపడతాయి. అలాంటి ఒక హార్మోనే ఆక్సిటోసిన్. ఇది కౌగిలించుకున్న ప్పుడు విడుదలయ్యే హార్మోన్. మానసిక వత్తిడి, రక్తపోటు తగ్గించి మిమ్మల్ని ఉల్లాసంగా మారుస్తుంది. ప్రేమ, నిస్వార్థగుణాన్ని కూడా పెంచుతుంది. సంతానోత్పత్తిని పెంచడానికి సహజ మార్గాలు..! ఈ హాయి కలిగించే హార్మోన్ స్త్రీని మాతృత్వానికి కూడా సిద్ధం చేస్తుంది. ఆక్సిటోసిన్ గురించిన వాస్తవాలు, గర్భధారణలో దాని పాత్ర ఇదిగో మీకోసం. ఎందుకు హత్తుకోవాలి? ఎందుకు హత్తుకోవాలి? మొదట, సెక్స్ తర్వాత స్త్రీలు ఎందుకు హత్తుకుని పడుకోవటానికి అంత తపిస్తారు? అది ఇదిగో ఈ కౌగిలింతల హార్మోన్ వల్లనే. దాని అసలు పేరు ఆక్సిటోసిన్. కౌగిలి, గర్భం దాల్చడానికి కల సంబంధం ఏంటి? చదవండి. ఆక్సిటోసిన్ పాత్ర ఆక్సిటోసిన్ పాత్ర ఆక్సిటోసిన్ కి ఇతర పాత్రలు కూడా ఉన్నాయి. వునరుత్పత్తి సామర్థ్యాన్ని సాధారణంగా ఉంచటం. భాగస్వామితో మానసికంగా దగ్గరవటానికి సాయపడటం. ఇవన్నీ కాక, ఆక్సిటోసిన్ వల్ల తల్లి తన బిడ్డను ప్రేమగా సంరక్షించగలుగుతుంది. ఇతర పాత్రలు ఇతరపాత్రలు ఆక్సిటోసిన్ ప్రసవ సమయంలో, నొప్పుల ప్పుడు సాయపడుతుంది. ప్రసవం జరిగే సమయంలో బిడ్డ బయటకి వస్తున్నప్పుడు యోని





కింద భాగాలలో ఇది విడుదల అవుతుంది. బిడ్డకి పాలు పట్టే సమ యాల్లో కూడా దీని ప్రాముఖ్యత కనపడుతుంది. అలర్ట్: కాఫీ తాగితే పిల్లలు వుట్టే అవకాశం లేదా!? కౌగిళ్ళు మరియు గర్భం కౌగిళ్ళు మరియు గర్భం ఎప్పుడైతే మగవాళ్ళు తమ భాగస్వాములను ఎక్కువ సేవు హత్తుకుంటారో, అది వారిలో ఆక్సిటోసిన్ ను ఎక్కువగా ఉత్పత్తిచేసి గర్భవతి అవ్వటం సులువయ్యేట్లా చేస్తుంది. స్పర్శ స్పర్శ దగ్గరి స్పర్శ కూడా ఆక్సిటోసిన్ ను ఉత్పత్తి చేస్తుంది. ఒక జంట హత్తుకుని ఉన్నప్పుడు, వారి చర్మాలు తగిలి, ఆక్సిటోసిన్ వల్ల వారు ఆ స్పర్శలో ఆనందాన్ని పొందుతారు. ఒక తల్లి బిడ్డను దగ్గరకి తీసుకున్నప్పుడు కూడా ఆక్సిటోసిన్ ఉత్పత్తి అవుతుంది. ఆక్సిటోసిన్ ను పెంచే విషయాలేంటి? ఆక్సిటోసిన్ ను పెంచే విషయాలేంటి? మానసిక వత్తిడి ఆక్సిటోసిన్ స్థాయిలను దారుణంగా పడేస్తుంది. వత్తిడి, బంధాలలో సంఘర్షణ ఈ హార్మోన్ ను ఆపేస్తాయి. ఇంట్లో శాంతియుత వాతావరణం, అన్ని సమయాల్లో తోడుండే భాగస్వామి ఆక్సిటోసిన్ ఉత్పత్తి స్థాయిని పెంచి, గర్భధార ణలో సాయపడతాయి. కౌగిలింతల పాత్ర కౌగిలింతల పాత్ర ఆక్సిటోసిన్ స్థాయిలు సాధారణం మారుతూ ఉన్నా, బిడ్డప్రసవం సమయంలో అత్యధికంగా విడుదలవుతుంది. అందుకని కనటం విషయంలో ఆక్సిటోసిన్ ను విస్మరించలేం. బంధాలను పటిష్ఠపరుచుకోవటం, గర్భధారణలో ఆక్సిటోసిన్ అనేక పాత్రలు పోషిస్తుంది.

క్రైం స్టోరీ

ప్రాణాలు బలితీసుకున్న ప్రేమ!

ప్రేమ కోసం ఉద్యోగం వదులుకున్నాడు. ప్రేమే సర్వస్వంగా బావించాడు. అదే ప్రేమ వంచిస్తే తనువు చాలించాడు. కాని జీవితంలో ప్రేమ ఒక భాగమే తప్ప, ప్రేమే జీవితం కాదన్న సత్యం తెలుసుకోలేకపోయాడు. తనను పెంచి పెద్దచేసిన అమ్మానాన్నలకు తానే సర్వం అని తెలుసుకోలేక పోయాడు. ఆకర్శనకు ప్రేమకు మధ్య ఉన్న వెంట్రుక వాసి తేడాను తెలుసుకోలేక, తనలాగే తన ప్రేయసికి తానే సర్వస్వం అని భ్రమించాడు. కాని నిండా మునిగాక కాని నిజం తెలియ లేదు. తన ప్రేమను చంపుకోలేక, ప్రేయసి చేసిన మోసం భరించలేక లేటుగా నిజం తెలిసి లేట్ ప్రేమికునిగా మిగిలాడు.కాని ఒక్క క్షణం కన్న వారి గురించి ఆలోచించలేని బలహీన క్షణంలో ఆత్మహత్యచేసుకున్నాడు.

రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో సంచలనంగామారి, కన్నవాళ్లకు, ఉన్న ఊరుకు విషాదం మిగిలించి ఇక సెలవంటూ వెళ్లిపోయిన ఓ యువకుని విషాధ ప్రేమగాథ ఇది. శ్రీరాంపూర్‌కు చెందిన యువకుడు వరంగల్ సమీపంలోని హసన్‌పర్తి వద్ద రైలు కింద పడి మంగళవారం తెల్లవారు జామున ఆత్మహత్య చేసుకున్నారు. స్నేహితులు, బంధువుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సీసీసీలోని నస్పూర్ తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని లక్ష్మీనగర్ పక్కన ఉండే తెలంగాణ కాలనీలో నివాసం ఉంటూ ఎస్సార్పీ-3 గనిలో పనిచేసే మేక మల్లయ్యకు ముగ్గురు కొడుకులు. వారిలో చిన్న కొడుకు నరేష్. పదో తరగతి వరకు ఆర్కే-6 కాలనీలో శ్రీవాణి విద్యానికేతన్‌లో చదివి, ఇంటర్, డిగ్రీ మంచిర్యాలలో పూర్తి చేశాడు. అనంతరం వరంగల్‌లోని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ (ఫైనాన్స్)పూర్తి చేశాడు. చెన్నైలోని క్యాప్‌జెమిని సంస్థలో ప్రాసెస్ అసోసియేట్‌గా పనిచేశాడు. శ్రీరాంపూర్‌లోని కృష్ణాకాలనీకి చెందిన ఒక యువతితో ప్రేమలో పడి, ఆమె కోసం ఉన్న ఉద్యోగాన్ని వదులుకున్నాడు. ఎంబీఏ చదివిన ఆ యువతి హైదరాబాద్‌లో పనిచేస్తుండటంతో తాను కూడా అక్కడే ఉద్యోగం వెతుక్కునే పనిలో పడ్డాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య ప్రేమ బెడిసికొట్టింది. నాలుగేళ్లుగా తనను ప్రేమిస్తున్న యువతి, ఇకపై తనను ప్రేమించడం కుదరదని, ఇంట్లోవాళ్లు ఒప్పుకోరని చెప్పడంతో కలత చెందిన నరేష్ మరో దేవదాసులా తయారయ్యాడు. ఆత్మహత్య చేసుకోవడానికి ముందు మధ్యాహ్నం ఫేస్‌బుక్‌లో తన ప్రేమ వ్యవహారాన్ని పేర్కొంటూ, తాను చనిపోతున్నట్లు పోస్ట్ చేశాడు. ఫేస్‌బుక్‌లో పెట్టిన పోస్ట్ ప్రకారం....ఆ యువతి వుట్టిన రోజు సందర్భంగా కలుసుకుందామని అడిగాడు. మా అన్నయ్య వస్తున్నాడని, బయటకు రావడం కుదరదని, సాయంత్రం కలుద్దామని చెప్పింది. సాయంత్రం వరకు వేచి చూడకుండానే నరేష్ ఉదయమే ఆమె నివసిస్తున్న హాస్టల్ దగ్గరకు వెళ్లగా, ఆమె మరో యువకుడితో చనువుగా ఉండటం కనిపించింది.



గతంలోనూ ఇదే వ్యక్తి విషయంలో తామిద్దరం గొడవ పడ్డామని, ఇప్పుడూ అదే వ్యక్తి తారసపడటంతో తాను తట్టుకోలేక పోయాయనే సారాంశాన్ని పోస్ట్ చేసి, తన ఆత్మహత్యకు కారణమైన ముగ్గురి పేర్లు ప్రస్తావించి, తల్లిదండ్రులకు క్షమాపణ చెబుతూ లేఖను ముగించాడు. అనంతరం ఆయన సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో భాగ్యనగర్ రైలెక్కి హసన్‌పర్తి స్టేషన్‌లో దిగినట్లు అనుమానిస్తున్నారు. రాత్రవూట నరేష్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో సీసీసీలో నివసిస్తున్న నరేష్ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. నరేష్ ఆత్మహత్య పట్ల ఆయన స్నేహితులు, బంధువులు కన్నీరు మున్నీరుగా రోదిస్తున్నారు. ఇలా చేసి ఉండాల్సింది కాదంటూ ఆయన మిత్రులు.. నరేష్ ఫేస్‌బుక్ టైం లైన్‌లో అనేక పోస్ట్‌లు పెట్టారు. చిన్నా తప్పుచేశావు..ప్రేమే జీవితం కాదు. ప్రేమికురాలే సర్వస్వం కాదు. నిన్ను కన్నవాళ్లను మరిచిపోయి, ప్రేయసి కోసం తనువు చాలించావు. ఇది సరైన నిర్ణయం కాదంటూ.. యువతకు ఇదో గుణపాఠం కావాలని, ప్రేమకు ఆకర్శణకు తేడా తెలుసు కోవాలంటూ ముఖపుస్తకంలో స్పందించిన ప్రతి ఒక్కరు పోస్టులు పెట్టారు. ఎందరు ఎన్ని చెప్పినా..ఎందరు ఎన్నిరకాలు సానుభూతి చూపిన పోయిన కొడుకు తిరిగి రాడుగా.. అందుకే కన్న కొడుకుపై ఎన్నో ఆశలు పెట్టుకుని రెక్కలు ముక్కలు చేసుకుని, కొడుకుల కోసం కడువులు మాడ్చుకుని పెద్ద చదువులు చదివించిన తల్లిదండ్రుల రోదనను తీర్చడం ఎవరి తరం కావడం లేదు. తమ కొడుకు ప్రయోజకుడై అవసాన దశలో ఆసరాగా ఉంటాడనుకున్న ఆ తల్లిదండ్రుల ఆశ నిరాశే అయ్యింది. కడ వరకు ఆసరాగా ఉంటాడని మురిసిన తల్లిదండ్రులకు కడువు కోత మిగిలింది. తాను ప్రేమించిన యువతి మోసం చేసిందని, ఆమె లేకుంటే ఇక భవిష్యత్తే లేదనుకుని ఆ కొడుకు ఆత్మ హత్య చేసుకున్న ఘటన పలువురి హృదయాలను కలచి వేస్తోంది. ఇంత కాలం పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులు, తోడుగా నిలిచిన స్నేహితులు, అండగా ఉన్న అన్నదమ్ములు, బంధువర్గం ఆ యువకుడి అకాల మరణం పట్ల కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అందుకే నిజమైన ప్రేమ బలి కోరదు. బలికాదు. బతికి సాధిస్తదన్న నిజం నేటి యువతరం తెలుసుకోవాలి. ఆకర్శణే ప్రేమ అనుకోకుండా, అమ్మానాన్నల ప్రేమతో పెరిగి పెద్దైన మనం వారికి తోడుగా ఉంటూ ప్రేమను పంచాలనే నిజం ఈ విషాద ప్రేమ గాథ అయినా యువతకు కనువిప్పు కల్గించాలని కోరుకుందాం.

కిరీటం అలంకరించుకొన్న శిరస్సు సుఖాలకు దూరం కావలసి వస్తుంది. -షేక్‌స్పియం

జాతకం

తూర్పు ముఖమున్న ఇల్లు సరికాదు

నా ఆర్థిక పరిస్థితి ఏం బాగోలేదు. గత నాలుగు నెలలుగా శాలరీ, నా ఉద్యోగ స్థితి ఎలావుం టుంది? భవిష్యత్తులో వేరే ఉద్యోగం దొరుకు తుందా?

– కె. లక్ష్మీ కుమార్, నెల్లూరు

మీరు ఇపుడున్న జాబ్‌లోనే కొంతకాలం ఉం డండి. 2014 నవంబర్ తర్వాత మార్పుం టుంది. ఈ సంవత్సరం సెప్టెంబర్ నుంచి బాగా నే ఉంటుంది.

కొన్ని పరిహారాలు పాటించడం మేలు. 'సుమంతో సుమంతో కార్తవీర్యార్జునాయనమః' అనే మంత్రాన్ని రోజూ గంటసేపు జపించడం మేలు. ఏ రకమైన రత్నం ధరించవద్దు కొన్ని రోజులు. ప్రతి బుధవారం దేవాలయ సంద ర్శన మంచిది. వచ్చే సంవత్సరం నవంబర్ నుంచి రవి ప్రవేశం వలన స్థలమార్పు కూడా ఉంటుంది.

★★★

నాకు ఉద్యోగం ఎప్పుడు దొరుకుతుంది? ప్రయివేటు ఉద్యోగం దొరుకుతుందా లేక ప్రభుత్వ ఉద్యోగం వస్తుందా?

– పింగళి శ్రీనివాస్, విజయవాడ

గవర్నమెంట్ జాబ్ అవకాశాలు కొంచెం సుమా రుగా ఉన్నాయి. ఏ జాబ్ చేసినా మంచిదే చేసే అవకాశాలున్నాయి ముందు ముందు. అందుకు కొన్ని పరిహారాలు పాటించడం మేలు. ఉగాది సమయానికి వృత్తి, వివాహం వరుసగా సూచింపబడుతున్నాయి.

పరిహారాలు...

ఉండే ఇల్లు ఎట్టి పరిస్థితుల్లో వాయువ్య ముఖం (పశ్చిమ /ఉత్తరం) కాకూడదు. అలాగే వాయు వ్యంలో ఎలాంటి దోషాలు ఉండరాదు. బహుశా మీరుండే ఇంటికి ఈ రకమైన దోషా లు ఉంటే చూసుకోండి. వేలుకి 'ము త్యం' పనికిరాదు. కుడిచేతి ఉంగరం వే లుకి కెంపు, చూపుడు వేలుకి కనకపుష్య రాగం కలిపి ధరించండి. తూర్పు, ఈశాన్యం మీకు బాగుంటాయి.

★★★

నా పుట్టిన తేదీ సరిగా తెలియదు. నేను 1996లో ఎంపీప పూర్తి చేశాను. ఇప్పటికీ ఉద్యోగ స్థిరత్వం లేదు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాను. ప్రస్తుతం ఓ చిన్న కంపెనీలో తక్కువ శాలరీకి పని చేస్తున్నా ను. నాకు పర్మినెంట్ ఉద్యో గం ఎప్పుడు లభిస్తుంది.

– జి.రామ్మోహన్

లేని వారికి దానము ఇస్తు న్నట్లుగా భా వన చేయండి. వీలైతే పంచదార, బియ్యం పిండి కలిపి ఇంట్లో ఎక్కడన్నా కనీసం కొన్ని రోజులు చీమలకు ఆహర పదార్థంగా అందించండి.

'శ్రీరాజమాతంగ్యైనమః' మంత్రాన్ని ప్రతి రోజు కనీసం గంట పఠించండి. ఇంట్లో ఏమైనా ఈశాన్య దోషాలుంటే సరిచేసుకోగలరు. వేలుకి రత్నాలేమైనా ఉంటే కొన్ని రోజులు తీసెయ్యడం చాలా మంచిది. ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన చేయండి. 21 వారాలలో మంచి ఫలితాలుంటాయి.

★★★

మేడమ్, నాకు ఉద్యోగం ఎప్పుడు దొరుకు తుంది?

– వెంకట్, ఏలూరు

మీకు ప్రస్తుతం ఏలిన నాటి శని దశ నడుస్తు న్నది. అయినప్పటికీ ఈసంవత్సరం కన్నా వచ్చే సంవత్సరం ఫలితాలు బాగుంటాయి. పరిహారాలు పాటిస్తే అన్ని విధాలా మంచిది. తూర్పు ముఖమున్న ఇల్లు మీకు సరిపడదు. వీలైనంత వరకు మీ కార్యక్రమాలు 'పడమర' వైపు అయితే మంచిది. మీకు పడమర, ఉత్తరం పనికి వస్తాయి. ఇంద్రనీలం (1 కేరట్‌పైన) కుడిచేతి మధ్య వేలుకి ధరించండి. ప్రతి ఆదివారం దేవాలయ సందర్శన. సూర్య నమస్కారాలు చాలా మేలు. అరుణ, ఆదిత్య హృదయ పారాయణ మంచిది.

★★★

నా డేట్ ఆఫ్ బర్త్ తెలియదు. నేను కోరుకున్న నెంబర్ 99. నేను ఏ పని చేసినా కలిసి రావడం లేదు. ప్రతి విషయంలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. రావలసిన డబ్బులు రావడం లేదు. ఏం చేస్తే నాకు కలిసివస్తుందో చెప్పండి.

– మద్దినేని అంకమ్మ చౌదరి

మీరు అడిగిన దాని ప్రకారం నడుస్తున్న సమయంలో తీవ్ర ఆటం కాలున్నాయి. చివరి క్షణంలో ఆశాభంగాలు వస్తున్నా యి. కొన్ని పరిహారాలు పాటించండి. ప్రతి గురువా రం, శనివారం దేవాలయ సందర్శన, శనివార నియమం, శనికి సంబందించి 'నువ్వులు' దానం. రత్నా లు ధరించనవసరం లేదు. కొత్తగా ఇక ముందు ఎవరికీ అప్పులు ఇవ్వొద్దు. ఆరు వారాల పాటు ప్రతి గురువారం ఆవుకి అరటిపండు పెట్టండి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....

పుట్టిన తేదీ : ....

పుట్టిన సమయం : ....

పుట్టిన ఊరు (మండలం) : ....

ప్రశ్న : ....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha,
Plot.No: 185, M.C.H. NO.258/1/185,
siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City,
Hyderabad - 500 072.

13-8-2017 నుండి 19-8-2017 రాశిఫలం



మేషం:Aries(అశ్విని, భరణి, కృత్తిక – 1) :వ్యాపారా భివృద్ధి జరుగును. సంఘములో పలుకుబడి పెరుగుతుంది. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు, కోరుకున్న చోటుకు బదిలీలు జరుగును. రాజకీయ రంగంలోని వారికి విశేషాభివృద్ధి కలుగును. విద్యార్థులకు ఉన్నత విద్యనభ్యసించే అవకాశం కలుగుతుంది. ఆది, సోమ, మంగళ, బుధ, గురువారములు అనుకూలిసాయి.



వృషభం:Taurus (కృత్తిక – 2,3,4, రోహిణి, మృగశిర – 1,2)::రాజకీయ రంగాల వారికి బాగుండును. బంధువుల సహకారం లభించును. పెద్దవారితో చెలిమి వలన కొన్ని సమస్యలు వస్తాయి. నూతన వ్యాపారములు మొదలు పెట్టెదరు. విద్యార్థులు రాణింతురు. ఉద్యోగస్తులకు బదిలీలు జరుగును. అర్ధాష్టమ శనిగలదు. శ్రీ విష్ణువును పూజించుట మంచిది.



మిధునం: Gemini (మృగశిర -3,4 ,3,4, ఆరుద్ర, పునర్వసు-1,2,3) ఊహించని సంఘటనలు జరుగును. ఉద్యోగస్తులకు అధికారుల వేధింపులు ఉండును. నూతన స్థలములందు వృత్తి, వ్యాపారములు చేస్తారు. ప్రభుత్వ రవాణా, విద్యుత్ శాఖ లందు పనిచేయువారికి బాగుండును. దానధర్మాలు చేయుదురు. క్లబ్బులు, లాటరీ రంగాలవారికి లాభించును.



కర్కాటకం: Cancer(పునర్వసు -4, స్థల వ్యాపారస్తులు ప్రత్యర్థుల కన్నా ముందుండి లాభాలు సంపాదిస్తారు. నిరుద్యోగులు, విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ఆరోగ్య విష యంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. కోర్టు సమస్యల నుండి విముక్తి లభిస్తుంది.కుటుంబ వ్యవహారాల్లో ఇతరులు జోక్యం చేసుకుంటారు.



సింహం:Leo (మఖ, పుబ్బ, ఉత్తర -1):గృహోపకరణములు కొంటారు. పలుకుబడి సంపాదించుటకు గట్టి కృషి చేయుదురు. ప్రకటన, విద్యా రంగాల వారికి అనుకూలంగా ఉండును. విద్యార్థులు కష్టపడి చదవాలి. ముఖ్య విషయములందు నిర్ణయములు వాయిదా వేయడం మంచిది. ఏల్నాటి శని గలదు. శ్రీ విష్ణువును, వెంకటేశ్వరుని పూజించుట మంచిది. ఆది, సోమ, మంగళ వారాలు అనుకూలంగా ఉండును.



కన్య:Virgo (ఉత్తర – 2,3,4, హస్త, చిత్త –1,2)::విద్యార్థులకు మంచి అభివృద్ధి కలుగును. రాజకీయ, సినీ, నాటక, ఇతర కళా రంగాల వారికి బాగుండును. అనుకున్న పనులు శ్రమ మీద జరుగును. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ఆర్థికపరిస్థితి బాగుండును. శత్రువులను జయింతురు. వివాహాది శుభకార్యాలు జరుగును. బాకీలు వసూలు అగును. రైతులకు లాభదాయకం..



తుల: Libra (చిత్త -3,4, స్వాతి, విశాఖ -1,2,3)

రాజకీయ నాయకులకు పలుకుబడి పెరుగును. ఉద్యోగస్తులకు బదిలీలు, ప్రమోషన్లు లభించును. తలపెట్టిన పనులు సుఖాంతమవుతాయి. చేతి పనుల వారికి విశేష ధనలాభం కలుగును. గనులు, భూమి, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభించును. శుక్ర, శనివారములు అనుకూలించును.



వృశ్చికం: Scorpio (విశాఖ -4 అనూరాధ, జ్యేష్ఠ) రాజకీయ నాయకులకు బాగుండును. ధైర్యముగా, సాహసంగా ఉందురు. కొత్త స్నేహితులు పరిచయమవుతారు. గూడాచారులకు బాగుండును. వివాహాది శుభకార్యములు జరుగును. పనులు, బాధ్యతలు సకాలంలో నేరవేర్చుదురు. మంగళ, బుధ వారాలు అనుకూలం. కార్మికులకు, చేతి పనివారికి ధనలాభం కలుగును.



ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ -1): వృత్తి వ్యాపారస్తులకు విశేష ధనలాభం కలుగును. వాహన లాభాలు కలుగును. నూతన గృహనిర్మాణం చేయుదురు. విద్యార్థులకు ఉన్నత విద్యనభ్యసించే అవకాశం వస్తుంది. పాపభీతి, దయ కలిగి యుందురు. దాన ధర్మాలు చేయుదురు. అందరి అభిమానం పొందుతారు. బుధ, గురువారాలు బాగుండును.



మకరం: Capricorn (ఉత్తరాషాఢ -2,3,4, శ్రవణం, ధనిష్ఠ -1,2): వృత్తి వ్యాపారములు సామాన్యంగా ఉండును. విద్యుశ్ఛక్తి, టెలిఫోను,నిర్మాణ రంగం వారికి బాగుం డును. స్వయం కృషి వలన లాభాలు కలుగును. ప్రయాణాలు వచ్చును. స్నేహితులతో జాగ్రత్తగా వ్యవహరించ వలెను. ఆర్థిక ఇబ్బందికలిగిననూ, సకాలములో ధనం లభించును. విహారాలోచిత ప్రయాణములు చేస్తారు. అష్ట మ శని గలదు. శ్రీ విష్ణువును ,శ్రీవెంకటేశ్వరుని పూజించాలి. అపవాదులు, అపోహలు కలుగును.



కుంభం:Aquarius (ధనిష్ఠ-3,4, శతభిష, పూర్వాభాద్ర- 1,2,3 ఆరోగ్యము బాగుండును. స్త్రీ స్నేహం లభించును. వ్యవసాయ దారులకు స్వల్ప లాభం. వృత్తి, పాల, ఉత్పత్తుల, వస్త్ర వ్యాపారులకు లాభించును. బంధుమిత్రులతో కలహాలు వచ్చును. అధిక ధన వ్యయం కలుగును. అనవసర ప్రయాణాలు వచ్చును. శ్రీ సుబ్రమణ్యేశ్వరుని ఆరాధించుట మంచిది.



మీనం:Pisces (పూర్వాభాద్ర -4,

ఈ రాశి అన్ని రంగాల వారికి అనుకూలంగా ఉండును. విశేష ధనలాభం కలుగును. శుభకార్యాలు జరుగుతాయి. గ్రామాధికారం సిద్ధించును. ఆది, సోమ, మంగళ వారాలు అనుకూలము.

నిద్రపోయి కలగన్నాను బ్రతుకంతా సుందరమని. మేలుకొని కనుగొన్నాను బ్రతుకు పెద్ద బాధ్యత అని. -గొథే

ఆలయం



గురువాయూర్... ఉన్నికన్నన్

శ్రీకృష్ణ ఆలయాలకు ఉత్తరభారతం ఎంతో ప్రఖ్యాతి గాంచింది. కానీ, దక్షిణభారత దేశంలో కూడా అత్యంత విశిష్టమైన, ఎంతో చారిత్రక విశేషం కలిగిన శ్రీకృష్ణుడి ఆలయం ఉంది. అదే కేరళలోని గురువాయూర్. బాలకృష్ణుడి రూపంలో భక్తుల కొంగుబంగారంగా వెలుగొందుతోన్న ఈ చిన్ని కృష్ణుడిని దర్శించుకోవడానికి ఏటా లక్షల్లో భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా అయ్యప్ప మాలధారణ ధరించిన స్వాములు శబరిమలై వెళ్లే సమయంలో కానీ, తిరుగు ప్రయాణంలో కానీ గురువాయూర్‌ను సందర్శించుకుంటూవుంటారు.

కేరళలోని త్రిచూర్‌కు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న చారిత్రక బాలకృష్ణుడి ఆలయం గురువాయూర్. ఈ ఆలయంలో కొలువై ఉన్న స్వామిని కన్నన్, ఉన్నికృష్ణన్ (బాలకృష్ణుడు), ఉన్నికన్నన్, గురువాయురప్పన్ అనే పేర్లతో కొలుస్తుంటారు. తులసి మాలలతో, ముగ్ధ మనోహర రూపంతో అలరించే బాలగోపాలుడి రూపం మరే ఆలయంలోనూ మనం కాంచలేము. నాలుగు చేతు లలో పాంచజన్య శంఖం, సుదర్శన చక్రం, కౌమోదకం, పద్మాలయాలను ధరించి అద్భుతంగా వుంటుంది శ్రీకృష్ణుడి ముగ్ధమనోహర రూపం.

కేరళ తిరుపతి..!

